PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 223 | విజయవాడ, సోమవారం 18 మార్చి 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Monday 18 March 2024 | Rs

రమేష్ ఎన్నికల బాండ్ల మాయ

3

నేటి నుంచి టెన్త్ పరీక్షలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 6,23,092 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఈ నెల 30 వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్ష ఏర్పాట్లపై పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్‌కుమార్ ఆదివారం సమీక్ష నిర్వహించారు. 3,437 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులను ఉదయం 8:45 గంటల నుంచి 9:30లోపు మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు. విద్యార్థులు హాల్ టికెట్లు చూపించి ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం పొందవచ్చునని తెలిపారు. ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ 0866-2974540 నెంబర్లలో సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లపై ప్రధానోపాధ్యాయుల సంతకం లేకపోయినా పరీక్షకు హాజరు కావొచ్చునని వెల్లడించారు.

ఉత్త మాటలే...!

- హోదా, విభజన హామీల ఊసెత్తని మోడీ
- విశాఖ ఉక్కు ప్రస్తావన లేదు
- చంద్రబాబు, పవన్‌లదీ అదే తీరు
- రాష్ట్రంలో అవినీతి సర్కారును ఓడించాలని పిలుపు
- వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యమని ప్రకటన
- ఇండియా బ్లాక్‌పై విమర్శలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో 'ప్రజాగళం' పేరుతో జరిగిన ప్రధాని మోడీ సభ మాటల మాయాజాలానికే పరిమితమైంది. ఎన్‌డిఎ కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి కలిసి రాష్ట్రంలో నిర్వహించిన తొలి సభ కావడంతో పాటు, ప్రధాని మోడీ హాజరవుతుండటంతో రెండు రోజుల ముందునుండే కార్పొరేట్ మీడియా విస్తృత ప్రచారం కల్పించింది. రాష్ట్రం ఎదుర్కుంటున్న అన్ని సమస్యలకు ఈ సభలోనే మోడీ పరిష్కారం చేస్తారన్నట్లుగా ఈ ప్రచారం సాగింది. అయితే, ఆదివారం సాయంత్రం జరిగిన సభలో మోడీ రాష్ట్రానికి సంబంధించిన అన్ని కీలక సమస్యలను విస్మరించారు. ప్రత్యేకహోదా, విభజన హామీలను కూడా ఆయన ప్రస్తావించలేదు. కొద్ది సంవత్సరాల క్రితం తాను స్వయంగా శంకుస్థాపన చేసి, పిడికెడు మట్టి, చెంబుడు నీళ్ల కుమ్మరించిన అమరావతికి కొన్ని కిలోమీటర్ల దూరంలోనే ఈ సభ జరిగినప్పటికీ రాజధాని అంశాన్ని మోడీ మాటవరసకి కూడా మాట్లాడలేదు. సంవత్సరాల తరబడి సాగుతున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటాన్ని ప్రస్తావించడం కానీ, రాష్ట్ర ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని చెప్పడంకానీ చేయలేదు. అసలు అటువంటి ఆందోళనే రాష్ట్రంలో జరుగుతున్న విషయం తెలియని విధంగా ప్రధాని ప్రసంగం సాగింది. ఇతర ముఖ్యమైన సమస్యలను

'ప్రజాగళం' సభకు హాజరైన జనం.. అభివాదం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, వేదికపై చంద్రబాబు, పవన్ తదితరులు

విస్మరించిన ప్రధాని 'వికసిత్ ఆంధ్రప్రదేశ్' తమ లక్ష్యమని చెప్పారు. సమస్యలు పరిష్కరించకుండా వికసిత రాష్ట్రం ఎలా సాధ్యమవుతుందో వివరించలేదు. ప్రధానికి ముందు ప్రసగించిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ కూడా ఈ అంశాలను నామమాత్రంగా కూడా ప్రస్తావించకపోవడంతో ఈ అంశాలపై ఎన్‌డిఎ కూటమి వైఖరి స్పష్టమైందన్న వ్యాఖ్యలు వినిపిస్తునాయి. తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన మోడీ రాష్ట్రంలో అవినీతి ప్రభుత్వం అధికారంలో ఉందని, దానికి చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రులు అవినీతిలో ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారని అన్నారు. కేంద్రంలో ఎన్‌డిఎకి మూడో సారి అధికారం ఇవ్వడం, రాష్ట్రంలో అవినీతి ప్రభుత్వానికి చరమగీతం పాడటమన్న రెండు సంకల్పాలను ప్రజలు తీసుకోవాలని చెప్పారు. వైసిపి పాలనలో గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని చెప్పారు. ఎన్‌డిఎతోనే దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. రాష్ట్రంలో జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదని, రెండూ ఒకే కుటుంబం చేతిలో ఉన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. ఇండియా బ్లాక్‌లో పార్టీలు ఎవరికి వారుగా వ్యవహరిస్తుంటారని అన్నారు. ఎన్నికల అవసరాలకోసం ఏర్పాటైందని

మిగతా 2లో

మా జెండాలు వేరైనా..అజెండా ఒక్కటే : చంద్రబాబు

రాష్ట్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం : పవన్

2

దగా చేసిన మోడీ

- విమర్శలపై జగన్ స్పందించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చిలకలూరిపేట సభలో ప్రధాని వ్యాఖ్యలు వట్టిమాటల జడివాన తప్ప ఈ రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తామో చెప్పలేదని, వికసిత ఆంధ్రప్రదేశ్ డబ్బా కొట్టడం తప్ప ఇప్పటి వరకు ఏం చేశారో, వచ్చే ఐదేళ్లలో ఏం చేస్తారో చెప్పలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో సమస్యల గురించిగానీ ఆఖరికి చిలకలూరిపేటకు కూతవేటు దూరంలో ఉన్న అమరావతి గురించి కూడా ప్రస్తావించకపోవడంతో మోడీ విద్రోహం బయటపడిందన్నారు. తెలుగులో మాట్లాడితే పొంగిపోతారని భావించారు తప్ప నిర్దిష్టమైన హామీలు ప్రకటించలేదని, జగన్ నవరత్నాలు వల్లెవేసినట్లు మోడీ పథకాలను వల్లెవేశారని తెలిపారు. పదేపదే డబుల్ ఇంజన్ సర్కారు అని చెబుతున్నారని, ఇది డబుల్ ఇంజన్ కాదని, డబుల్ నాటక సర్కారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీతో జతకడుతూనే జగన్ ప్రభుత్వాన్ని మోస్తున్న సర్కారని, 11 విద్యా సంస్థలు ఇచ్చానని చెప్పిన మోడీ ప్రహరీలు కూడా పూర్తికాలేదనే విషయం తెలియదా? అని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేస్తున్నా గిట్టుబాటు ధర గురించి ప్రస్తావించలేదని, పోర్టులు, బ్లూ ఎకానమీ అంటే ఆంధ్ర వనరులను అదానీకి అప్పనంగా కట్టబెట్టడమేనా అని విమర్శించారు. ఆయుష్మాన్ భారత్ పేరుతో 1.20 కోట్ల మందికి ఆరోగ్యం అందించామని చెప్పడం పచ్చి బూటకమని పేర్కొన్నారు. దానినే పదేపదే చెప్పుకోవడం సిగ్గుచేటని, ప్రజల ఆరోగ్యం డేటాతో ఫార్మా కంపెనీలను ఉద్ధరించడానికే ఆయుష్మాన్ భారత్‌ను తెచ్చారన్నది నగ్నసత్యమని పేర్కొన్నారు. బాబూ, పవన్ మోడీని పొగడటానికే సరిపోయిందని, మోడీ మరలా ప్రధానయితే ఈ రాష్ట్రానికి ఏం చేస్తారో, ఏం కావాలో చెప్పలేకపోయారని, మోడీ విజనే తన విజనని చంద్రబాబు చెప్పడం ద్వారా తనకు ప్రత్యేక విజన్ లేదని తేలిపోయిందని పేర్కొన్నారు. ఎన్‌టిఆర్‌ను పొగిడితే చప్పట్లు కొట్టారని, అదే ఎన్‌టిఆర్ బాబ్రీ మసీదును కూలగొట్టడాన్ని వ్యతిరేకించారని, ఫెడరలిజాన్ని కాపాడటం కోసం నిలబడ్డారని, అవన్నీ మరిచిపోయి లౌకికవాదాన్ని పెకిలించే మోడీ సరసన చేరడం సిగ్గుచేటని పేర్కొన్నారు. మోడీ విమర్శలన్నీ ఇండియా బ్లాకుమీదే ఎక్కుపెట్టారని, దేశ వ్యాప్తంగా ఇండియా బ్లాకుకు వస్తున్న ఆదరణ చూసి మోడీ తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. టిడిపి, జనసేన, బిజెపి పొత్తు వినాశనకరమైందని, ఆంధ్రప్రదేశ్‌ను ధ్వంసం చేస్తుందని పేర్కొన్నారు. తెలుగు ప్రజలు మోడీ చేసిన అన్యాయాన్ని మర్చిపోరని, ప్రశ్నిస్తారని, బిజెపితో పొత్తును టిడిపి శ్రేణులూ ప్రశ్నించాలని కోరారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవినీతి ప్రభుత్వమని మోడీ చేసిన వ్యాఖ్యలపై జగన్ స్పందించాలని కోరారు. లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులు, అభివృద్ధిని కోరుకునేవారు, వామపక్షాలను ఇండియా బ్లాకును ఓట్లువేసి గెలిపించాలని, రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపికి సున్నా చుట్టి పంపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బాబు, మోడీ మధ్య డీల్ ఏమిటి?

- వైసిపి నేత, మాజీ మంత్రి పేర్ని నాని

2

పటిష్టంగా కోడ్ అమలు

అధికారులకు సిఇఒ ముఖేష్ కుమార్ మీనా ఆదేశాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లో రాజకీయ ప్రకటనలతో ఉన్న హోర్డింగులు, పోస్టర్లు, కటౌట్లను తక్షణమే తొలగించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా అమలు పరిచేందుకు తీసుకుంటున్న చర్యలను ఆదివారం సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు విస్తృతంగా పర్యటిస్తూ, ఈ నియమ, నిబంధనలను పటిష్టంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా విధుల్లో చేరని ఎన్నికల అధికారులపై తక్షణమే క్రమశిక్షణ చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. అన్ని జిల్లాల అధికారులు ఎన్నికల నిర్వహణ ప్రణాళికలను ఎన్నికల కమిషన్ కార్యాలయానికి పంపించాలన్నారు. సి-విజిల్ యాప్‌లో అందే ఫిర్యాదులపై 100 నిమిషాల్లోపు, ఎన్నికల సంఘం నుంచి అందే ఫిర్యాదులపై అదేరోజు, మీడియాలో ప్రచురితమయ్యే ఫిర్యాదులపై 24 గంటల్లో చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. హైకోర్టులో దాఖలైన కేసులపై సమీక్షిస్తూ, కేసులకు సంబంధించిన వాస్తవ నివేదికను ఎలక్షన్ కమిషన్‌కు అందజేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సెక్టోరల్ అధికారులకు మెజిస్ట్రీరియల్ అధికారులు ఇచ్చే ప్రతిపాదనలను వెంటనే హోంశాఖకు పంపించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు సిఇఒలు పి కోటేశ్వరరావు, ఎమ్ఎన్ హరెంధిర ప్రసాద్, జాయింట్ సిఇఒ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఇఒ, కె విశ్వేశ్వరరావు, ఎస్ మల్లిబాబు తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు

హోర్డింగుల తొలగింపు

- ఎన్నికల కమిషన్ ఆదేశాలతో అధికారుల చర్యలు

2

జూన్ 2నే అరుణాచల్, సిక్కిం అసెంబ్లీల కౌంటింగ్

న్యూఢిల్లీ : అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌లో ఎన్నికల కమిషన్ (ఇసి) మార్పులు చేసింది. ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీల గడువు జూన్ 2తో ముగియనున్నందున కౌంటింగ్ తేదీని జూన్ 4కి బదులుగా జూన్ 2కు మార్పు చేసినట్లు ఇసి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. లోక్‌సభ ఎన్నికలతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ జూన్ 4న చేపట్టనున్నట్లు శనివారం ప్రకటించిన ఇసి, ఆదివారం ఈ మేరకు మార్పులు చేసింది. ఆ రెండు రాష్ట్రాల్లోని పార్లమెంట్ నియోజకవర్గాల కౌంటింగ్‌లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలోనూ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

బాండ్లపై మరికొన్ని వివరాలు

- ఇసి వెబ్‌సైట్‌లో ఎలక్టోరల్ బాండ్ల కొత్త సమాచారం
- బిజెపికే రూ.6,986.5 కోట్లు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎలక్టోరల్ బాండ్ల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం మళ్లీ వెబ్‌సైట్‌లో పెట్టింది. సుప్రీంకోర్టు సూచనతో బాండ్ల వివరాలను మరోసారి వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు ఎక్స్‌లో ఇసి పేర్కొంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఇటీవల ఇసికి ఎలక్టోరల్ బాండ్ల వివరాలను పిడిఎఫ్ రూపంలో అందించిన విషయం తెలిసిందే. ఆ తరువాత ఇసి డేటాను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఎస్‌బిఐ బాండ్ల ఆల్ఫా న్యూమరిక్ నెంబర్లను ఎన్నికల కమిషన్‌కు అందించకపోవడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ధర్మాసనం ఎస్‌బిఐ తీరును తప్పుపట్టింది. ఎలక్టోరల్ బాండ్ల వివరాల వెల్లడిపై ఈనెల 11న తాము ఇచ్చిన ఆదేశాలను పూర్తిస్థాయిలో పాటించలేదంటూ మండిపడింది.

బాండ్ల ఆల్ఫా న్యూమరిక్ నంబర్స్ లేకపోవడంతో ఏ కంపెనీ ఏ పార్టీకి ఎంత విరాళాలు ఇచ్చిందో స్పష్టంగా తెలియడం లేదని.. బాండ్లతో ముడిపడిన అన్ని వివరాలను వెల్లడించాలని గతంలోనే ఆదేశించినా ఆ సమాచారం ఎందుకు ఇవ్వలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు విచారణను ఈనెల 18కి వాయిదా వేసిన సర్వోన్నత న్యాయస్థానం.. ఎస్‌బిఐకి నోటీసులు జారీ చేసింది. ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. బిజెపికి రూ.6,986.5 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లు వచ్చాయి. 2019-20లోనే రూ.2,555 కోట్లు ఎలక్టోరల్ బాండ్లు వచ్చాయి. టిఎంసి రూ.1,397 కోట్లు, కాంగ్రెస్‌కు రూ.1,334.35 కోట్లు, వైసిపికి రూ.442.8 కోట్లు, టిడిపికి రూ.181.35 కోట్లు, బిఆర్‌ఎస్‌కి రూ.1,322 కోట్లు, డిఎంకెకి రూ.656.6 కోట్లు, బిజెడికి రూ.944.5 కోట్లు, జెడిఎస్‌కి రూ.89.75 కోట్లు, శివసేనకు రూ.60.4 కోట్లు, ఆర్‌జెడికి రూ.56 కోట్లు, ఎస్‌పికి రూ.14.05 కోట్లు, అకాలీదళ్‌కి రూ.7.26 కోట్లు, అన్నాడిఎంకెకి రూ.6.05 కోట్లు, నేషనల్ కాన్ఫరెన్స్‌కి రూ.50 లక్షలు వచ్చాయి. సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ పార్టీలు ఎలక్టోరల్ బాండ్లు స్వీకరించలేదు. అందుకు అవసరమైన అకౌంట్ కూడా తీసుకోలేదు. బిఎస్‌పి, ఎంఐఎం పార్టీలకు ఎలాంటి విరాళాలు అందలేదు.

2019 ఎన్నికలకు ముందే బిజెపికి బాండ్ల ద్వారా రూ. 3962 కోట్లు

2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపికి అక్షరాల రూ.3,962 కోట్లు ఎన్నికల బాండ్ల ద్వారా విరాళంగా వచ్చాయి. బిజెపి ఎన్నికల కమిషన్‌కు అందజేసిన సీల్డ్ కవర్ డేటాలోని వివరాలను ఇసి విడుదల చేసింది. ఎన్నికల బాండ్లు ఇచ్చిన దాతల పేర్లు, వివరాలను పార్టీ నిర్వహించాల్సిన అవసరం లేదు కాబట్టి, వాటి జాబితా వెల్లడించడం లేదని లేదని తెలిపింది. అయితే బాండ్లను నగదు రూపం లోకి మార్చుకున్నట్లు తెలిపింది. ఎన్నికల బాండ్ల ద్వారా 2019 ఎన్నికల ముందు వరకూ బిజెపి రూ.3962 కోట్లు సంపాదించింది. ఈ మొత్తాన్ని 2019 ఎన్నికల్లో బిజెపి ఖర్చు చేసినట్లు భావిస్తున్నారు. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం భారత్‌లో జరిగిన 2019 ఎన్నికలు ప్రపంచంలోనే అతి ఖరీదైనవి. 2016 అమెరికా ఎన్నికలు (డొనాల్డ్ ట్రంప్ విజేతగా నిలిచిన ఎన్నికలు) కంటే కూడా భారత్ ఎన్నికలే ఖరీదైనవి కావడం విశేషం. ఇసి వెల్లడించిన వివరాల ప్రకారం బిజెపికి 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.2,10,00,02,000, 2018-19లో రూ.14,50,89,05,000, 2019-20లో రూ.25,55,00,01,000 విరాళాలుగా వచ్చాయి. 2020-21లో రూ.22,38,50,000, 2021-22లో రూ.10,33,70,00,000, 2022-23లో రూ. 2,94,14,99,000 విరాళాలుగా అందాయి. 2023-24లో (2023 సెప్టెంబరు 30 వరకూ) రూ.4,21,27,51,000 విరాళాలుగా వచ్చాయి.

నెర్రెలు బారిన పొలాలు

- కీలక దశలో ఆయకట్టు శివారు భూములకు అందని సాగునీరు
- వరి పంటను రక్షించుకోవడానికి తీవ్ర అవస్థలు
- ఆయిల్ ఇంజన్లు, బోర్లు, కారెం ద్వారా తడులు
- అయినా, పంట చేతికొస్తుందో? రాదోననే ఆందోళనలో రైతులు

పాలకోడేరు మండలం మోగల్లులో నెర్రలు వారిన తన వరి పొలాన్ని చూపిస్తున్న రైతు నాగేశ్వరరావు

ప్రజాశక్తి- భీమవరం

గోదావరి ఆయకట్టు శివారు భూముల్లో సాగులో ఉన్న వరికి నీరు సక్రమంగా అందడం లేదు. పంట పొలాలు నెర్రెలు బారుతున్నారు. పంటను రక్షించుకోవడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. అదనపు పెట్టుబడి అవుతోంది. అయినా, పంట చేతికొస్తుందో? రాదో? అన్న ఆందోళన నెలకొంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రబీలో 4.60 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. 11 ప్రధాన పంట కాలులు, ఇతర పంట కాలువలు ఉన్నాయి. కాలువల ఆధునీకరణ పనులు పూర్తి స్థాయిలో చేపట్టకపోవడం, ప్రధాన, ఉప కాలువల్లో తూడు, ఇతర వ్యర్థాలు పేరుకుపోవడంతో శివారు ఆయకట్టు భూములకు సాగునీటి ఎద్దడి ఏర్పడింది. వీరవాసరం మండలం మచ్చపూరి, పాలకోడేరు మండలం మొగోళ్లు, గుత్తులవారిపాలెం, ఆచంట వేమవరం, కొడమంచిలి, ఎలమంచిలి, నరసాపురం, శేరేపాలెం, కొప్పర్రు, ఆకివీడు, ఉండి, కాళ్ల, భీమవరం తదితర ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ప్రస్తుతం వరి చేలు చిరు పొట్ట దశ నుంచి ఈనిక దశలో ఉన్నాయి. ఈ దశలో సాగు నీరు ఎక్కువగా అవసరం. ఈ ఏడాది జనవరి నుంచి గోదావరిలో నీటిమట్టం ఆశాజనకంగా లేదు. దీనికి తోడు గతేడాది వచ్చిన మిచౌంగు తుపాను కారణంగా రబీ సాగు ఆలస్యమైంది. దీంతో, ఏప్రిల్ నెలాఖరు వరకు సాగునీరు అందుతుందో? లేదో? తెలియని పరిస్థితి ఉంది. గత నెల ఐదో తేదీ నుంచి జిల్లాలో వంతుల వారి విధానం అమలవుతోంది. ప్రతి కాలువకు ఆరు రోజుల చొప్పున నీటిని అందిస్తున్నారు. వచ్చే నెల తొమ్మిదో తేదీ వరకు నీరందించేలా ప్రణాళికలు రూపొందించామని అధికారులు చెప్తున్నారు. అధికారుల లెక్కలకు, క్షేత్ర స్థాయి పరిస్థితులకు పొంతన లేకుండా ఉంది. ఇప్పటికే శివారు ఆయకట్టు భూములకు నీరందడం లేదు. దీంతో, ఉమ్మడి జిల్లాలో సుమారు 60 వేల ఎకరాలకు తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో వరి పంట పొలాలు నెర్రెలు బారాయి. ఇప్పటికే ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టారు. పంటను కాపాడుకోవడానికి అవకాశం ఉన్న చోట ఆయిల్ ఇంజన్లు, బోర్లు, కారెం ద్వారా పొలాలకు సాగు నీరు అందిస్తున్నారు. ఇందుకోసం అదనంగా ఖర్చువుతోందని రైతులు వాపోతున్నారు.

ఆధునీకరణ పనులకు లభించని ఆమోదం

ఉండి, తాడేపల్లిగూడెం, తణుకు, నరసాపురం సబ్‌డివిజన్ల పరిధిలో 57 అత్యవసర పనులకు రూ.3.97 కోట్లతో గత డిసెంబరులో

మిగతా 2లో

రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తున్న వి శ్రీనివాసరావు

దళిత డిక్లరేషన్ ప్రకటించాలి

- అన్యాయం చేస్తున్న టిడిపి, జనసేన, వైసిపిలకు బుద్ధి చెప్పాలి
- కెవిపిఎస్ ఆధ్వర్యంలో విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

దళితలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించేవిధంగా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు దళిత డిక్లరేషన్‌ను ప్రకటించాలని దళిత సంఘాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో దళిత డిక్లరేషన్‌పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. . కెవిపిస్ రాష్ట్ర అధ్యక్షుడు ఓ నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, దళిత శోషణ్ ముక్తి మంచ్ (డిఎస్ఎమ్ఎమ్) జాతీయ నాయకులు వి శ్రీనివాసరావు, పౌర హక్కుల నేత పిచ్చుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 77 ఏళ్ల స్వతంత్ర దేశంలో నేటికీ దళితులపై నిత్యం దాడులు,

మిగతా 2లో

నంద్యాల సదస్సులో మాట్లాడుతున్న ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చిష్టీ

శ్రీకాకుళం సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్

సిఎఎతో యావత్తు దేశానికి హానికరం

సదస్సులు, రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల ఆందోళన

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) ఒక రాష్ట్రానికో, ముస్లిములకో నష్టం కాదని, యావత్తు దేశానికే హానికరమని పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ మతంతో సహా అన్ని మతాల వారికీ ఇబ్బందులు తప్పవని, అస్సాంలో శిబిరాల్లో తలదాచుకున్న వారే దీనికి ఒక ఉదాహరణని పేర్కొన్నారు. దేశాన్ని బలహీనపరిచే ఈ చట్టాన్ని అందరూ కలిసికట్టుగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సిఎఎకు వ్యతిరేకంగా శ్రీకాకుళం, నంద్యాలలో సదస్సులు, ఏలూరులో రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం నిర్వహించారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, జై భారత్ పార్టీల ఆధ్వర్యాన శ్రీకాకుళంలో జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ మాట్లాడుతూ కార్పొరేట్లు, మతతత్వశక్తులు కలిసి సాగిస్తున్న దోపిడీ విధానాలపై జనం ఏకం కాకుండా మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేషాలు రగిలించే ప్రయత్నం చేస్తోందన్నారు. సిఎఎ వల్ల నష్టం గురించి జగన్‌కు, చంద్రబాబుకు తెలిసినా స్పందించకుండా బిజెపికి లొంగుబాటు ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. పైగా, ఈ చట్టం వేరే రాష్ట్రాలకు సంబంధించినదని చంద్రబాబు చెప్పడం శోచనీయమన్నారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్రంలోనూ సిఎఎను అమలు చేయబోమని ముఖ్యమంత్రి జగన్ ఎందుకు చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవివి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ అస్సాంలో నిర్వహించిన సర్వేలో ముస్లిములు ఆరు లక్షల మంది ఉంటే, హిందువులు 12 లక్షల మంది ఉన్నారని, వీరంతా ఈ దేశ పౌరులమని ఆధారాలు చూపించాల్సిన పరిస్థితులు వచ్చాయని వివరించారు.

నంద్యాల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చిష్టీ మాట్లాడుతూ అస్సాంలో జారీ చేసిన జాతీయ పౌరసత్వ రిజిస్టర్ (ఎన్‌ఆర్‌సి)ని దేశమంతటికీ విస్తరింపజేయాలని చూస్తున్నారని, దీనివల్ల దేశంలోని ముస్లిములకే కాక హిందువులు, ఇతర ప్రజానీకానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. సరైన పత్రాలు సమర్పించలేని వారంతా విదేశీయులుగా ముద్రపడి శరణార్థి శిబిరాల్లో బిక్కుబిక్కుమంటూ బతకాల్సి ఉంటుందన్నారు.

ఏలూరు రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు, ఆమ్‌ఆద్మీ పార్టీ అధ్యక్షులు మస్తాన్, జమాతే ఇస్లామిక్ సంస్థ అధ్యక్షులు ఇస్మాయిల్ షరీఫ్, బిఎస్‌పి ఏలూరు అధ్యక్షులు రత్నబాబు మాట్లాడారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు దేశ ప్రజలను మత ప్రాతిపదికన విడగొట్టాలని చూస్తున్నాయని విమర్శించారు. సిఎఎను మన రాష్ట్రంలో అమలు చేయబోమని అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

ఎవరిద్వారా ఎంత అందిందో చెప్పండి

- 'బాండ్ల'పై టిడిపి, వైసిపి, జనసేనకు వి.శ్రీనివాసరావు ప్రశ్న

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా అందిన నిధులకు సంబంధించిన పూర్తి వివరాలను బయట పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఏ పెట్టుబడిదారుడు, ఏ కంపెనీ నుండి ఎంత మొత్తం నిధులు అందాయో తెలియచేయాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో 'బాండ్ల వ్యవహారం అతిపెద్ద స్కామ్' అని పేర్కొన్నారు. మొత్తం బాండ్లలో సగం రూ.6,986.5 కోట్లు బిజెపికి వెళ్లాయని తెలిపారు. వైసిపికి రూ.337 కోట్లు, టిడిపికి రూ.218.88 కోట్లు, జనసేనకు రూ.21 కోట్లు కార్పొరేట్ సంస్థల ద్వారా వచ్చాయని, ఇవి ఎవరెవరు ఇచ్చారో బయటపెట్టాలని కోరారు. ఆయా పార్టీలు కూడా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలక్టోరల్ బాండ్ల విధానం రాజ్యాంగ విరుద్ధమని, రాజ్యాంగంలో ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం వాక్ స్వాతంత్ర్యాన్ని, సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టంగా తన తీర్పులో వెల్లడించిందని పేర్కొన్నారు. విశ్వసనీయత, పారదర్శకత, నీతి, నిజాయితీ గురించి పదే పదే ప్రస్తావించే జగన్మోహన్‌రెడ్డి బాండ్ల ద్వారా అందిన నిధుల విషయాన్ని ప్రజలకు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో అవినీతి గురించి, స్కామ్‌ల గురించి జీరో బడ్జెట్ పాలిటిక్స్ గురించి రోజూ మాట్లాడే చంద్రబాబు, పవన్ కల్యాణ్ కూడా సమాధానం చెప్పాలని కోరారు. దేశవ్యాప్తంగా బాండ్లపై చర్చ జరుగుతుంటే ఈ ముగ్గురూ తేలుకుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆ పార్టీల జెండాల రంగులే వేరని, ఎజెండా ఒక్కటేనని తెలిపారు. రాజకీయాలను డబ్బులు ఏ స్థాయిలో ప్రభావితం చేస్తున్నాయో ప్రజలకు అర్థమవుతోందని వివరించారు. ఎలక్టోరల్ బాండ్లను రద్దు చేయాలని సిపిఎం మొదటి నుండి పోరాడుతోందని, సుప్రీం కోర్టులో కేసు వేసి చివరి వరకూ పోరాడిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి సమాచారం చాలా అవసరమని, ఎలక్టోరల్ బాండ్లు చట్టబద్ధ క్విడ్‌ప్రోకో అని విమర్శించారు.

బాబు, మోడీ మధ్య డీల్ ఏమిటి?

- మాజీ మంత్రి పేర్ని నాని

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బాబు, మోడీ మధ్య డీల్ ఏమిటో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని వైసిపి నాయకులు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ప్రశ్నించారు. ఆదివారం సాయంత్రం వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుర్చీల కోసమే మోడీ, బాబు, పవన్ కలిశారని విమర్శించారు. మోడీని తిట్టిన నోటితోనే ఆయన్ను పొడగడం ఏమిటో చెప్పాలన్నారు. మోడీ కనికరం కోసం కాళ్లబేరానికి చంద్రబాబు వెళ్లారని అన్నారు. పాచిపోయిన లడ్డూలు ఇప్పుడు తాజావి ఎలా అయ్యాయో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చెప్పాలని ప్రశ్నించారు. బాబు అవినీతి పరుడు అన్న మోడీ ఇప్పుడు అతని అవినీతి ఏమైందో చెప్పాలని మోడీని ప్రశ్నించారు. ఆయన చేసిన పాపాలను ఏ గంగాజలంతో కడిగారో చెప్పాలన్నారు. ప్రత్యేక హోదా, పోలవరానికి నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఆల్ ఇండియా చంద్రబాబు కమిటీలా కాంగ్రెస్ ఉందని అన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వలేదని తిట్టిన బాబు ఇప్పుడు ఎందుకు పొడిగారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని కోరారు.

కేంద్రం కుట్రతో 'ఉక్కు' విలవిల

- జిందాల్ చొరబాటుతో స్టీల్‌ప్లాంట్‌కు కొత్త కష్టాలు
- మూలకు చేరిన థర్మల్ పవర్ ప్లాంట్, సింటర్ ప్లాంట్, పలు విభాగాలు
- వెంటాడుతున్న నిధుల కొరత

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

కేంద్రంలోని బిజెపి సర్కారు ప్రయివేటీకరణ వ్యూహంతో విశాఖ స్టీల్ ప్లాంట్ విలవిల్లాడుతోంది. ప్రభుత్వ రంగ సంస్థల్లోకి ప్రయివేట్ శక్తులు జొరబడితే ఫలితాలు ఎలా ఉంటాయో ఈ కర్మాగారాన్ని చూస్తే ఇట్టే అర్థమవుతోంది. కేంద్రం, స్టీల్ యాజమాన్యం సంయుక్తంగా జిందాల్‌ను ప్లాంట్‌లోకి ప్రవేశింపజేయడంతో ప్లాంట్‌లోని పలు విభాగాలు తాజాగా మూలనపడ్డాయి. రిపేర్లకు సైతం కేంద్ర స్టీల్ మంత్రిత్వ శాఖ నుంచి ఒక్క రూపాయి కూడా రావడం లేదు. యాజమాన్యం చోద్యం చూస్తోంది. థర్మల్ పవర్ ప్లాంట్ (టిపిపి), సింటర్ ప్లాంట్, ఆర్‌ఎంహెచ్‌పి, ఎఫ్‌ఎంబి వంటి కీలక విభాగాల్లో స్పేర్ పార్ట్స్ ఏర్పాటుకు నిధుల్లేక ఈ విభాగాలు మూతపడ్డాయి.. దీంతో, ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతోందని కార్మికులు, స్టీల్ ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. 2022 జనవరిలో ప్లాంట్‌లో మంచి ఉత్పత్తి జరుగుతున్న, మార్కెట్ కండిషన్స్ కూడా సానుకూలంగా ఉన్న తరుణంలో బ్లాస్ట్ ఫర్నేస్-3ను యాజమాన్యంతో కేంద్రం మూయించేసింది. సుమారు ఏడాది పాటు ఈ డ్రామాను నడిపించింది. మూడు నెలల క్రితం మార్కెట్ కండిషన్స్ అననుకూలంగా ఉన్నప్పుడు జిందాల్‌కు ఎంట్రీ ఇచ్చింది. స్టీల్ మంత్రిత్వ శాఖకు చెందిన జాయింట్ సెక్రటరీ ఈ ప్లాంట్‌లో ఈ నెల 16న పర్యటించారు. రా మెటీరియల్, ఐరన్ ఓర్ సమకూర్చలేమని ఆయన చేతులెత్తేసినట్లు కార్మికులు చెబుతున్నారు. ఎక్కడ నుంచైనా యాజమాన్యం తెచ్చుకోవాలని సూచన చేసి ఢిల్లీకి వెళ్లిపోయారని, యాజమాన్యం బాధ్యతారహితంగా అందుకు తలూపిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జిందాల్ వచ్చాక తగ్గిన ఉత్పత్తి

ప్లాంట్‌లోని బ్లాస్ట్ ఫర్నేస్-3 నడిచినప్పుడు ఉత్పత్తి ఉరకలు వేసేది. 2022 జనవరిలో దీన్ని ఆపేశారు. మార్కెట్‌లో మెటీరియల్ నిల్వ ఉండిపోయిందనే సాకు చూపి బ్లాస్ట్ ఫర్నేస్-3ని ఉక్కు యాజమాన్యం, కేంద్ర స్టీల్ మంత్రిత్వ శాఖ మూసివేశాయి. అప్పటి నుంచి రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లపైనే ఉత్పత్తి జరిగింది. బిఎఫ్-3ని మూసెయ్యడంతో ప్లాంట్‌కు ఆర్థికంగా నష్టమని సిఐటియు గట్టిగా వాదించి పోరాటాలు సాగించింది. స్టీల్ డిమాండ్ పడిపోతున్న తరుణంలో జిందాల్‌ను ఎంటర్ చేయడం కోసం యాజమాన్యం, కేంద్ర స్టీల్ మంత్రిత్వ శాఖ కూడబలుక్కుని కేంద్ర బిజెపి ఆదేశాలతో గత ఏడాది డిసెంబరులో బిఎఫ్-3ని పున:ప్రారంభించాయి. 2022 ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకూ రెండు ఫర్నేస్‌ల్లో (బిఎఫ్-3 నడవనప్పుడు) స్టీల్ ఉత్పత్తి 16 వేల టన్నులు ఉండేది.

రెండు ఫర్నేస్‌లపై ఇంత ఉత్పత్తి జరగడం ఓ రికార్డు. ప్రస్తుతం బిఎఫ్-3 ప్రారంభమయ్యాక మూడూ కలిసి చేస్తున్న తాజా ఉత్పత్తి కేవలం 13 వేల టన్నులే. దీంతో, జిందాల్ వచ్చిన తర్వాత ఉత్పత్తి తగ్గిందనే విషయం స్పష్టమవుతోంది. ప్రస్తుతం పలు విభాగాల్లో యంత్ర పరికరాలు మొరాయించే స్థితికి చేరాయి. యాజమాన్యం కావాలనే రిపేర్లకు నిధులివ్వకుండా ప్లాంట్‌ను నిర్వీర్యం చేస్తోందని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్‌లో ఎంట్రీ కోసం జిందాల్ నుంచి రూ.1,200 కోట్లు కేంద్రం (స్టీల్ యాజమాన్యం) తీసుకుంది. మరో రూ.800 కోట్లు టాటా నుంచి తీసుకున్నారు. వీళ్లు వచ్చాక ఉత్పత్తి సరిగా రావడం లేదు. జిందాల్ వస్తే అన్ని సమస్యలూ పరిష్కారం అవుతాయని యాజమాన్యం చెప్పింది. వాస్తవ ఫలితం అందుకు భిన్నంగా ఉంది.

ప్రజాగళం సభ బాగా జరిగింది

- సభ అనంతరం పవన్, చంద్రబాబుతో మోడీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కూటమి సభ బాగా జరిగిందని, ప్రజల్లో ఉత్సాహం కనిపించిందని ప్రధాని మోడీ అన్నారు. బొప్పూడి సభ అనంతరం ప్రధాని మోడీతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు అరెస్టు, ఆయన ఆరోగ్యంపైనా మోడీ అడిగినట్లు తెలిసింది. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులను ప్రధానికి చంద్రబాబు, పవన్ మోడీకి వివరించారు.

నిరాశ పరిచిన మోడీ ప్రసంగం

- ప్రస్తావన లేని హోదా, విభజన హామీలు
- కార్యకర్తల్లోనూ అసంతృప్తి

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

టిడిపి-జనసేన-బిజెపి నిర్వహించిన తొలి ఎన్నికల సభలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగం నిరాశ పరిచింది. రాష్ట్ర ప్రజలతోపాటు టిడిపి-జనసేన కార్యకర్తల్లో కూడా అసంతృప్తి నెలకొంది. రాష్ట్ర విభజన హామీలు, ప్రత్యేక హోదా ఊసే లేదు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం, విశాఖరైల్వే జోన్ వంటి అంశాలపై పల్లెత్తు మాట కూడా అనలేదు. టిడిపి, అధినేతలను పొగడటం ఎన్‌డిఎ కూటమికి ఓటేయాలని పదేపదే అనడం తప్ప కేంద్రం నుంచి రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి సహకారం అందిస్తామనే అంశం ప్రస్తావించలేదు. రాష్ట్రాభివృద్ధికి అవసరమైన రోడ్ మ్యాప్‌ను మోడీ, చంద్రబాబు, పవన్ ప్రకటిస్తారని మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎదురుచూశారు. అయితే అన్ని రాష్ట్రాలకు ఇస్తున్నట్లే రాష్ట్రానికి ఇస్తున్న జల్‌జీవన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను తాము రాష్ట్రంలో అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకొచ్చారు. గత పదేళ్ల నుంచి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పలేకపోయారు. ఇరు పార్టీల అధినేతలు వైసిపి అధినేత జగన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించడానికే పరిమితమైపోయారు. 2018లో ఎన్‌డిఎ కూటమి నుంచి బయటకు వచ్చిన చంద్రబాబుపై మోడీ గతంలో తీవ్ర విమర్శలు చేశారు. పోలవరాన్ని ఎటిఎంగా మార్చుకున్నారని ఆరోపించారు. ఎన్‌డిఎతో పొత్తు ఖరారైన తరువాత వైసిపి అధినేతపై కూడా మోడీ అలానే విమర్శలు చేస్తారని భావించారు. కానీ జగన్‌ను ఒక్క మాట కూడా అనలేదు. కాంగ్రెస్‌పై ఎప్పటిలాగే విమర్శలు చేశారు.

పొగడ్తలతో సరి

మోడీని చంద్రబాబు, పవన్ పొగడ్తలతో ముంచెత్తారు. రాష్ట్రానికి ఏమి కావాలో ఇద్దరూ మోడీ ముందు మాట్లాడలేకపోయారు. ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని కోరారు గానీ విభజన హామీలు, హోదా, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, రాజధాని నిర్మాణం, పోలవరం అంశాల గురించి కనీసం ప్రస్తావించలేదు.

ఉత్త మాటలే...!

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. పదేళ్ల తన పాలనలో రాష్ట్రానికి ఎంతో చేశానని చెప్పారు. అనేక జాతీయ విద్యాసంస్థలను ఇచ్చినట్లు తెలిపారు. ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ పథకాల గురించి ఊదరగొట్టారు. దేశ వ్యాప్తంగా 30 కోట్ల మందిని పేదరికం నుండి బయట పడేసినట్లు చెప్పారు. ఎన్‌డిఎకు 400కు పైగా ఎంపీ సీట్లు దాటాలని అప్పుడే వికసిత్ భారత్, ఆంధ్రప్రదేశ్ లక్ష్యం సాధ్యమవుతుందని చెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇద్దరూ రాష్ట్ర వికాసానికి చేసిన కృషిని, పోరాటాన్ని ప్రజలు గుర్తించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ డబుల్ ఇంజిన్ సర్కారు రావాలని చెప్పారు. కోటప్ప కొండకు సమీపంలో సభ జరుగుతుండటంతో 'త్రిమూర్తుల' ఆశీర్వాదం తనకు లభిస్తోందని చెప్పారు. మూడవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత మరిన్ని ధృడమైన నిర్ణయాలను తీసుకోవాల్సివుందన్నారు. మాజీ ప్రధాని పివి నరసింహారావును, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌టి రామారావును తన ప్రసంగంలో మోడీ గుర్తు చేసుకున్నారు. ఎన్‌టిఆర్ రాముడి పాత్రలో జీవించారని, రైతుల కోసం, పేదల కోసం పోరాడారని అన్నారు. ఎన్‌టిఆర్ శతాబ్ది ఉత్సవాల వేళ ఆయన స్మారక నాణాన్ని విడుదల చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్మరించిన, తెలుగుబిడ్డ పివి నరసింహారావుకు భారత రత్న ఇచ్చి గౌరవించినట్లు చెప్పారు.

మా జెండాలు వేరైనా..అజెండా ఒక్కటే : చంద్రబాబు

ఎన్‌డిఎ కూటమిలో తమ పార్టీల జెండాలు వేరువేరు అయినా అజెండా ఒక్కటేనని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. 'ప్రజాగళం' సభలో మోడీపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. 'మోడీ విజనే .. నా విజన్' అని ఆయన ప్రకటించారు. 'ప్రజాగళం' సభలో ప్రధానికి ముందు ప్రసంగించిన బాబు ఆయనను ప్రశంసలలో ముంచెత్తారు. 'మోడీ వ్యక్తి కాదు. భారతదేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్న శక్తి. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం. ప్రపంచం మెచ్చిన నాయకుడు.' అని అన్నారు. ' మా జెండాలు వేరు కావచ్చు. అజెండా ఒక్కటే. సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యం' అని అన్నారు. రాష్ట్ర పునర్ నిర్మాణ సభగా ప్రజాగళం సభను ఆయన అభివర్ణించారు. ఐదేళ్ల కాలంలో జరిగిన విధ్వంసం, అహంకార పాలనతో ప్రజల జీవితాలు నాశనమయ్యాయని చెప్పారు. ప్రజల గుండె చప్పుడు బలంగా వినిపించేందుకే టిడిపి, జనసేన, బిజెపి జట్టుకట్టినట్లు తెలిపారు. భారత్‌ను నెంబర్ వన్ దేశంగా తీర్చి దిద్దే శక్తి మోడీకి ఉందని, ఆయన నాయకత్వంలో దేశం దూసుకుపోతుందని చెప్పారు. రాష్ట్ర విభజన తరువాత ఎదురైన సమస్యలను, సవాళ్లను అధిగమించినట్లు తెలిపారు. రాజధాని అమరావతి పూర్తయివుంటే రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉండేదని చెప్పారు. జగన్ మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అన్నారు. పోలవరాన్ని గోదావరిలో కలిపారని, సహజ వనరులను దోచేశారని, జె. బ్రాండ్‌తో కల్తీ లిక్కర్ తెచ్చి అనేకమందిని బలితీసుకున్నారని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులను తరిమేశారని చెప్పారు. పరిశ్రమలు, ఉద్యోగాలు లేవన్నారు. బంగారంలాంటి రాష్ట్రాన్ని జగన్ చీకటి మయం చేశారని చెప్పారు. అక్రమ కేసులు పెట్టి రాజకీయలను కలుషితం చేశారని అన్నారు. ఆయన అధికార దాహానికి బాబాయ్ బలయ్యారని, ఇద్దరు చెల్లెళ్లు రోడెక్కారని అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలని,ప్రజలు గెలవాలని అన్నారు. దేశంలో ఎన్‌డిఎకు 400కు పైగా సీట్లు వస్తాయని, రాష్ట్రంలో 25 ఎంపీ సీట్లు గెలిపించే బాధ్యతను ప్రజలు తీసుకోవాలని చెప్పారు.

రాష్ట్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం : పవన్

దేశంతో పాటు, రాష్ట్రంలోనూ ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చెప్పారు. రాష్ట్రంలో ఎన్‌డిఎ పునరుద్ధరణతో ప్రజలు ఆనందంగా ఉన్నారని చెప్పారు. 2014లో తిరుపతి వెంకన్న సాక్షిగా పొత్తు ప్రారంభమైందని, బెజవాడ దుర్గమ్మ సాక్షిగా ఇప్పుడు కొత్త రూపు తీసుకుంటోందని అన్నారు. మోడీ అమరావతికి అండగా ఉండటానికి వచ్చారని, భవిష్యత్తులో అమరావతి దేదీప్యమానంగా వెలుగొందుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ సారా వ్యాపారిగా మారారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు రాజధానిగా మార్చిందని విమర్శించారు. అవినీతి, నల్లధనాన్ని తగ్గించడా నికి మోడీ ప్రయత్నిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నల్లధ నాన్ని పెంచి పోషిస్తుందన్నారు.

సంపూర్ణ మద్యపానం అని చెప్పి సారా వ్యాపారం జగన్ చేస్తున్నారని విమర్శించారు. మోడీ దేశాన్ని డిజిటలైజేషన్ వైపు తీసుకుపోవడానికి ప్రయత్నిస్తున్నారని, జగన్ మద్యం షాపుల్లో నగదును మాత్రమే అనుమతిస్తూ రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారని అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి 2019లో 10.24 శాతంగా ఉండగా, ప్రస్తుతం-3 శాతానికి పడిపోయిం దన్నారు. డబ్బు అండతో ఏమైనా చేయగలనని జగన్ అనుకుంటున్నారని, ఎన్నికల కురుక్షేత్రంలో ఆయన ఓటమి ఖాయమని చెప్పారు. పొత్తే గెలుస్తుందని, కూటమిదే విజయమని అన్నారు.

'ఉక్కు' పరిరక్షణకు పాటుపడే వారికే మద్దతు

- స్టీల్‌ప్లాంట్ ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం పాటుపడే వారికే ఈసారి ఎన్నికల్లో కార్మికుల మద్దతు ఉంటుందని స్టీల్‌ప్లాంట్ ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు తౌడన్న, వి.శ్రీనివాసరావు తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 1130వ రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యకర్తలు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభుత్వం చేయని కుట్ర లేదన్నారు. ఆ పార్టీని ఎన్నికల్లో ఓటుతో ఓడించడం ద్వారానే ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోగలమని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం పాటుపడే వారికి ఓట్లు వేయాలని కార్మికులను కోరారు. ఉక్కు కర్మాగారం పరిరక్షణ అంశాన్ని రాజకీయ పార్టీలు వారివారి మేనిఫెస్టోల్లో పెట్టాలని డిమాండ్ చేశారు.

సదస్సులో మాట్లాడుతున్న పరకాల ప్రభాకర్

దేశభక్తి ముసుగులో బిజెపి నాటకాలు

- మోడీ హయాంలో పెరిగిన అవినీతి
- 'బిజెపి వాగ్దానాలు - వైఫల్యాలు' సదస్సులో పరకాల ప్రభాకర్

ప్రజాశక్తి - సీతమ్మధార (విశాఖపట్నం)

దేశభక్తి ముసుగులో బిజెపి నాటకాలు ఆడుతోందని, ఆ ప్రభుత్వ హయాంలో గడిచిన పదేళ్లలో అవినీతి విపరీతంగా పెరిగిందని ప్రముఖ రాజకీయ, ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్ అన్నారు. 'బిజెపి వాగ్దానాలు - వైఫల్యాలు' అనే అంశంపై భారత్ బచావో సంస్థ ఆధ్వర్యాన విశాఖలో ఆదివారం సదస్సు జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా పరకాల హాజరై మాట్లాడారు. బిజెపి హయాంలో నిరుద్యోగం పెరిగిందని, మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా బిజెపి పాలన సాగిందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని విమర్శించారు. తాను రచించిన 'ది క్రూక్డ్ టింబర్ ఆఫ్ న్యూ ఇండియా' పుస్తకాన్ని ప్రచురించడానికి కొంతమంది ప్రచురణకర్తలను మెయిల్స్ ద్వారా సంప్రదించగా ఎవ్వరూ స్పందించకపోవడం బాధ అనిపించిందన్నారు. రూ.లక్షల కోట్లు అవినీతి సొమ్మును వెనక్కి తెస్తానని చెప్పి గద్దెనెక్కిన బిజెపి ఆ అవినీతిని మరింత పెంచి పోషించిందని ఆరోపించారు. భారత్ బచావో సంస్థ ఎపి చైర్మన్ సి.భాస్కరరావు మాట్లాడుతూ దేశాన్ని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పగించిందని విమర్శించారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ బిజెపి మేనిఫెస్టోలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, యువతను ఎలా మోసగించారో వివరించారు. 'ది క్రూక్డ్ టింబర్ ఆఫ్ న్యూ ఇండియా' పుస్తకంలో దేశం ఎటువైపు ప్రయాణిస్తుందో స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ నిర్వీర్యం చేశారన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని అరికట్టాలని ఇసిని కోరారు. సదస్సులో పరకాల ప్రభాకర్ రచించిన 'ది క్రూక్డ్ టింబర్ ఆఫ్ న్యూ ఇండియా' పుస్తకంపై పలువురు వక్తలు మాట్లాడారు. భారత్ బచావో సంస్థ విశాఖ అధ్యక్షులు ఎస్‌ఆర్.వేమన అధ్యక్షతన జరిగిన సదస్సులో జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకులు వివి.లక్ష్మీనారాయణ, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు శీతల మదన్, కాంగ్రెస్ నాయకులు సుధాకర్, క్రిస్టియన్ మైనార్టీ సంఘం నాయకులు జి.స్వామినాథన్, ముస్లిం మైనార్టీ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

దళిత డిక్లరేషన్ ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి)

అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. దళితులను ఓటు బ్యాంక్‌గా ఉపయోగించుకోవటమే తప్ప, వారిని కనీసం మనుషులుగా కూడా చూడటం లేదన్నారు. కేంద్రంలో బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా సబ్‌ప్లాన్ చట్టాన్ని తీసుకురాలేదని, ప్రభుత్వ రంగ సంస్థల్లో రిజర్వేషన్లనూ అమలుచేయటం లేదని వారు అన్నారు. మనువాద మతోన్మాద ఆర్‌ఎస్‌ఎస్ మోడీ వల్ల లౌకిక రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. బిజెపి ప్రభుత్వం దళితుల హక్కులను కాలారాస్తోందని అన్నారు. రాష్ట్రంలో రోజురోజుకు దళితులపై దాడులు పెరుగుతున్నాయని చెప్పారు. బిజెపి విధానాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా అమలు చేస్తూ, దళితులకు అన్యాయం చేస్తున్న టిడిపి,జనసేన, వైసిపిలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పి, వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులను ఎన్నుకోవాలని ఈ సందర్భంగా వారు వ్యాఖ్యానించారు. ఎస్‌సి,ఎస్‌టిలపై దాడులు, హత్యలు, అత్యాచారాలపై కేసులను విచారించటానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలుచేయాలని, ఎస్‌సి,ఎస్‌టి,విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి సంఘాలకు కమిటీలలో ప్రాతినిధ్యం కల్పించాలని, కుల వివక్ష, అంటరానితనంపై ప్రభుత్వమే ప్రచారం నిర్వహించి, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని తీర్మానంలో పేర్కొన్నారు. ఉపాధి హామీ కింద నిధులు పెంచాలని, పనిని 100 రోజుల నుంచి 200ల రోజులకు పెంచాలని తీర్మానించారు. నిర్బంధ ఉచిత విద్యహక్కు చట్టం ప్రకారం దళిత విద్యార్థులు చదువుకోవటానికి తగిన చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం ప్రకారం బడ్జెట్లో పక్కదారి పట్టించిన నిధులను కేటాయించాలని తీర్మానించారు. వీటితో పాటు మొత్తం 27 తీర్మానాలను రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించి, తీర్మానించారు. వీటన్నింటిని కూడా అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో పొందుపరిచి, ప్రకటించాలని రౌండ్ టేబుట్ సమావేశం తీర్మానించింది. ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం జోనల్ కార్యదర్శి గుటాల పాపారావు, జి స్వరూప్ దత్, జిఆర్‌కే పోలవరపు, గోళ్ల నారాయణరావు, దడాల సుబ్బారావు, గంజిరామారావు తదితరులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.

నెర్రెలు బారిన పొలాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వానికి అధికారులు ప్రతిపాదనలు పంపారు. కర్ర నాచు, తూడు తొలగింపు, ఎత్తిపోతల పథకాల పనులు వీటిలో ఉన్నాయి. వీటికి నేటికీ ఆమోదం లభించలేదు.

పట్టించుకునే వారేరీ

సాగునీటి ఎద్దడి తలెత్తి పంట పొలాలు నెర్రెలు బారుతున్నా అధికారులు పట్టించుకోవట్లేదు. ఇప్పటికే ఎకరాకు రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టాను. పంటను రక్షించుకోవడానికి ఆయిల్ ఇంజన్ ద్వారా తడులు ఇస్తున్నాను. దీనివల్ల ఎకరా ఒక్కంటికీ రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకు అదనపు పెట్టుబడి అవుతోంది. కాలువలను ఆధునీకరించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు.

-కె.సత్యనారాయణ, కౌలు రైతు

పూర్తి స్థాయిలో సాగు నీరందించాలి

సాగు నీటి కాలువల నీటి ప్రవాహం లెవలింగ్ పెంచాలి. ఆక్వా చెరువులకు నీరు తరలిపోకుండా చర్యలు చేపట్టాలి. నిరంతరం లస్కర్లను కాలువలపై పర్యవేక్షణకు ఉంచాలి. ప్రతి ఎకరాకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలి.

-మామిడిశెట్టి రామాంజనేయులు,
ఎపి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

అదుపుతప్పి బోల్తా కొట్టిన బస్సు

ప్రయివేటు బస్సు బోల్తా

- 15 మందికి గాయాలు

ప్రజాశక్తి-అద్దంకి (బాపట్ల జిల్లా)

ప్రయివేటు బస్సు బోల్తాపడి 15 మందికి గాయాలైన సంఘటన బాపట్ల జిల్లా అద్దంకి మండలంలోని తిమ్మాయపాలెం గ్రామ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దర్శి మండలం కొర్రపాడు గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి తమ మనుమరాలు పుట్టువెంట్రుకల మొక్కు తీర్చుకోవడం కోసం ప్రయివేటు స్కూల్ బస్సులో కోటప్పకొండకు బయలుదేరారు. తిమ్మాయపాలెం సమీపంలోకి రాగానే బస్సు అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 15 మందికి గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించి స్థానికులు ఘటనా స్థలానికి చేరుకొని బస్సులో గాయపడిన వారిని బయటకు తీసి అద్దంకి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని సిఐ కృష్ణయ్య పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో కాల్పులు

- ఇద్దరు మావోయిస్టులు మృతి

ప్రజాశక్తి - చింతూరు, పెదబయలు (అల్లూరి జిల్లా)

ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర అడవుల్లో ఆదివారం ఉదయం తుపాకుల మోత మోగింది. బీజాపూర్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు ఇద్దరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హెగ్మటా అటవీ ప్రాంతంలో సుమారు 25 మంది మావోయిస్టులు సమావేశమైనట్టు పోలీసు ప్రత్యేక భద్రతా బలగాలకు సమాచారం అందింది. దీంతో వారు కూంబింగ్ నిర్వహించారు. మావోయిస్టులు ఎదురుపడడంతో పోలీసులు కాల్పులు మొదలుపెట్టారు. ఈ ఘటనలో మావోయిస్టు పార్టీ ఇంద్రావతి ఏరియా కమిటీ కమాండర్ మల్లేష్, మాడ్ డివిజన్ కమిటీ కమాండర్ అరుణ్ అలియాస్ రూపేష్ మృతి చెందారు. మరికొందరికి గాయాలయ్యాయి. మిగిలిన మావోయిస్టుల కోసం అడవిని జల్లెడ పడుతున్నారు. కాల్పులు చోటుచేసుకున్న ప్రదేశంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - కృష్ణగిరి

అప్పుల బాధతో రైతు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం లాలుమాన్‌పల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. లాలుమాన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు షేక్ అల్లా బకాష్ (38) తన సొంత పొలం మూడెకరాలుతో పాటు ఓ నాలుగెకరాలు కౌలుకు తీసుకుని పంట సాగు చేస్తున్నారు. గతేడాది సొంత పొలం రెండెకరాలలో ఉల్లి పంట సాగు చేయగా దిగుబడి ఆశించినంత వచ్చినా ధర లేకపోవడంతో నష్టం వాటిల్లింది. ఈ సంవత్సరం ఏడెకరాల్లో మిర్చి పంట సాగు చేశారు. ఈ ఏడాది వర్షాభావం వల్ల ఈ పంట దిగుబడి తగ్గిపోవడం, గిట్టుబాటు ధర రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. పంట సాగు కోసం చేసిన అప్పులు రూ. 11 లక్షలకు చేరుకున్నాయి. రుణదాతలు అప్పు చెల్లించాలని ఒత్తిడి చేయడంతో మనస్తాపానికి గురయ్యారు. శనివారం సాయంత్రం పొలంలో పని ఉందని వెళ్లి రాత్రైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి చూడగా అపస్మారక స్థితిలో అల్లా బకాష్ పడి ఉన్నారు. కుటుంబ సభ్యులు డోన్ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన ఆదివారం ఉదయం మృతి చెందారు. అల్లా బకాష్‌కు భార్య షేక్ హలీమా, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కృష్ణగిరి ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి కేసు దర్యాప్తు చేపట్టారు.

రమేష్ ఎన్నికల బాండ్ల మాయ

- హిమాచల్‌లో 'రుత్విక్'కు డ్యామ్ కాంట్రాక్టు
- ఆ వెంటనే రూ.45 కోట్ల బాండ్లు కొనుగోలు
- త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ లావాదేవీలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిజెపి రాజ్యసభ ఎంపి సిఎం రమేష్ భారీ మొత్తంలో ఎన్నికల బాండ్ల కొనుగోలు చేయడం, ఆయన సదరు బాండ్లను కొనుగోలు చేసిన సమయం అనేక అనుమానాలకు తావిస్తోంది. హిమాచల్‌ప్రదేశ్‌లో ఒక కీలకమైన జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణపనులను ఆయన తనయుడు సిఎం రిత్విక్ రమేష్ కీలక పాత్రదారిగా ఉన్న రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ (ఆర్‌పిపిఎల్) కైవసం చేసుకోవడం, ఆ తర్వాత ఆదాయపన్ను శాఖ అధికారులు ఆయన సంస్థలకు చెందిన కార్యాలయాల్లో సోదాలు జరపడం తదితర పరిణామాల నేపథ్యంలో సిఎం రమేష్‌కు చెందిన సంస్థలు భారీ మొత్తంలో ఎన్నికల బాండ్లు కొన్నారు. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందే వాటిని కొనుగోలు చేయడం విశేషం. హిమాచల్ ప్రదేశ్‌లో సున్నీ జలవిద్యుత్ ప్రాజెక్టు కోసం రూ.1,098 కోట్ల విలువైన నిర్మాణ పనుల కాంట్రాక్టును పొందిన కొద్ది రోజులకే రిత్విక్ సంస్థ రూ.5 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేశారు. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేయగా..ఆ తర్వాత మళ్లీ రూ.40 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్‌పిపిఎల్)లో రిత్విక్ రమేష్ ఆపరేషన్స్ ప్రెసిడెంట్‌గా కీలకమైన బాధ్యతల్లో ఉన్నారు. రిత్విక్ అనేది 1999 మార్చి 31న హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రైవేట్, అన్‌లిస్టెడ్ కంపెనీ. ఈ సంస్థకు 2023 జనవరి 14న సున్నీ డ్యామ్ నిర్మాణ పనుల కాంట్రాక్టు లభించింది.

రెండు విడతల్లో కొనుగోళ్లు

సున్నీ డ్యామ్ కాంట్రాక్టును పొందిన రెండు వారాల తరువాత, ఆర్‌పిపిఎల్ 2023 జనవరి 27న ఒక్కొక్కటి రూ.కోటి చొప్పున ఐదు బాండ్‌లను కొనుగోలు చేసింది. రిత్విక్ ప్రాజెక్ట్స్ 2023 ఏప్రిల్ 11న మరో విడత రూ.40 కోట్లు విలువ చేసే 40 బాండ్‌లను కొనుగోలు చేసింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇది జరిగింది.

ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఇఎ) 2023 జనవరి 4 రూ.2,614 కోట్ల సున్నీ డ్యామ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్‌ను ఆమోదించింది. పది రోజుల తరువాత రిత్విక్ ప్రాజెక్టులకు నిర్మాణ కాంట్రాక్టు లభించింది. ఆర్‌పిపిఎల్ తనను తాను 'ప్రముఖ నిర్మాణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థగా పేర్కొంది. కంపెనీ దేశవ్యాప్తంగా జల విద్యుత్ ప్రాజెక్టులు, కాంక్రీట్ డ్యామ్‌లు, స్పిల్‌వేలు, సోలార్ ప్రాజెక్టులు, సొరంగాలు, నీటిపారుదల కాలువలు, వంతెనలు, హైవేలు, హౌసింగ్ కాలనీల నిర్మాణంలో గణనీయమైన పురోగతిని సాధించింది' అని పేర్కొంది.

సున్నీ డ్యామ్‌కు వ్యతిరేకంగా నిరసనలు

సున్నీ డ్యామ్ హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లా, మండి జిల్లాల్లో విస్తరించి ఉన్న సట్లెజ్ నదిపై నిర్మిస్తున్న రన్-ఆఫ్-ది-రివర్. తక్కువ పరిహారం, 2013 భూసేకరణ, పునరావాసం, పునరావాస చట్టం అమలు చేయకపోవడం, ప్రాజెక్టు స్థలంలో చెత్తాచెదారం 900 మీటర్ల పరిధికి మించి పడిపోవడం, పంట నష్ట పరిహారం చెల్లించడం, స్థానికులకు సైట్‌లో ఉద్యోగాలు తగినంతగా అందించకపోవడం వంటి వాటిని నిరసిస్తూ బాధిత గ్రామాల స్థానికులు ఆందోళనలు చేస్తున్నారు. 2023 డిసెంబరులో ప్రారంభమైన నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. తమ భూములను పాక్షికంగా లేదా పూర్తిగా కోల్పోయిన 1,000 మందికి పైగా భూ యజమానులు తమ డిమాండ్‌లను నెరవేర్చకపోతే దేశవ్యాప్త రైతుల నిరసనలకు పిలుపునిచ్చేందుకు నిర్ణయించుకున్నారు.

చంద్రబాబుకు ఎంపి సిఎం రమేష్ సన్నిహితుడు. 2019 వరకు టిడిపిలో ఉన్నారు. 2014- 2018 మధ్య తెలంగాణ నుంచి పార్టీ రాజ్యసభ ఎంపిగా ఉన్నారు. ఆయన కంపెనీ అనేక ప్రధాన నీటిపారుదల, నిర్మాణ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి పొందింది. ఆయన కుమారుడు రిత్విక్ రమేష్ కంపెనీ బోర్డులో 'ప్రెసిడెంట్ ఆపరేషన్స్' హోదాలో ఉన్నారు.

2003లో కంపెనీ ఆదాయం రూ.61 కోట్లు ఉన్న ప్రభుత్వ సబ్-కాంట్రాక్టర్ 2009లో రూ.488 కోట్లకు ఎలా పెరిగిందనే దానిపై సిబిఐ విచారణ కోరుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును 2009లో వైఎస్ విజయలక్ష్మి ఆశ్రయించారు. రాజకీయ ప్రేరేపితమని కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది.

2018 అక్టోబరులో సిఎం రమేష్‌కు చెందిన రూ.100 కోట్ల విలువైన లావాదేవీలపై ఆదాయపు పన్నుశాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కడపలోని ఆయన ఇంటిపై, హైదరాబాద్‌లోని ఆర్‌పిపిఎల్ కార్యాలయ ఆవరణలపై దాడులు నిర్వహించింది. ఆర్‌పిపిఎల్ 'కనిపెట్టలేని లావాదేవీల'తో రూ.74 కోట్లను స్వాధీనం చేసుకుంది. మరో రూ.24 కోట్లు 'అవాస్తవమైనవి' అని పేర్కొన్నారు. అనంతరం కొన్ని నెలల తరువాత 2019 జూన్‌లో రమేష్ బిజెపిలో చేరారు.

సిపిఎం చిలకలూరిపేట పట్టణ కార్యదర్శి గృహనిర్బంధం

గృహ నిర్బంధం చేసేందుకు వచ్చిన కానిస్టేబుల్

ప్రజాశక్తి - చిలకలూరిపేట (పల్నాడు జిల్లా)

సిపిఎం చిలకలూరిపేట పట్టణ కార్యదర్శి పి వెంకటేశ్వర్లును పోలీసులు ఆదివారం గృహ నిర్బంధం చేశారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలంలోని బొప్పూడిలో టిడిపి, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగళం సభ నేపథ్యంలో ముందస్తుగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా నిర్బంధించారు. ఎన్నికల కోడ్ వచ్చినా తమను ఇలా నిర్బంధించడం సరికాదని వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేక హోదా, ఇతర విభజన హామీల అమలును విస్మరించిన ప్రధాని మోడీ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని, పైగా విశాఖ ఉక్కునూ అమ్మాలని చూస్తున్నారని విమర్శించారు. మరోవైపు సిఎఎను తెచ్చి ఎన్నికల్లో మత ప్రాతిపదికన లబ్ధి పొందాలని చూస్తున్నారని, ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేనకూ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం తప్పదని పేర్కొన్నారు.

బాబు, జగన్, పవన్ ముగ్గురూ మోడీ భజనపరులే : తులసిరెడ్డి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, ప్రతిపక్ష టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ ముగ్గురూ ప్రధాని మోడీ భజనపరులేనని ఎపిసిసి మీడియా కమిటీ చైర్మన్ ఎన్ తులసిరెడ్డి విమర్శించారు. విశాఖ విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసిందేమీలేదని తెలిపారు. విశాఖ రైల్వే జోన్, కాకినాడ పెట్రోలియం కారిడార్, కడప ఉక్కు కర్మాగారం, పోలవరంతో పాటు పలు ప్రాజెక్టులను కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రత్యేక హోదాను విస్మరించిందని విమర్శించారు. వైసిపి, టిడిపి రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి మోడీ కీర్తనతో కాలక్షేపం చేస్తున్నాయన్నారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రుణాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని అన్నారు. ల్యాండ్ మాఫియా, ఎర్రచందనం, మట్టి మాఫియాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఆదరణ పెరిగిందని, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యాన జరిగిన సభకు విశేష ఆదరణ దక్కిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్తల శ్రీరామమూర్తి, అధికార ప్రతినిధి జి వెంకటరావు, ఎబిఎన్ వర్మ, కుమార్ రెడ్డి, రాములు పాల్గొన్నారు.

'నాగలి కూడా ఆయుధమే' వైవిధ్యమైన కవిత్వశిల్పం

- ప్రముఖ సాహితీవేత్త కోయి కోటేశ్వరరావు

'నాగలి కూడా ఆయుధమే' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్య అతిథులు

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

కొమ్మవరపు విల్సన్ రావు రాసిన వైవిధ్యమైన కవిత్వ శిల్పం 'నాగలి కూడా ఆయుధమే' అని ప్రముఖ సాహితీవేత్త, హైదరాబాద్ సిటీ కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ కోయి కోటేశ్వరరావు ప్రశంసించారు. కర్నూలు నగరంలోని లలిత కళా సమితి ఆడిటోరియంలో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో 'నాగలి కూడా ఆయుధమే' పరిచయ సభ జరిగింది. సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు అధ్యక్షత వహించిన ఈ సభలో కోటేశ్వరరావు పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కవిత్వం రాయడం ఒక కళ అని, భావాల అలలు, అనుభవాల ఉప్పెనలతో జతగట్టి గొప్ప కవిత్వం సమాజంలో పురుడుపోసుకుంటుందని, అటువంటి కవిత్వమే 'నాగలి కూడా ఆయుధమే' అని పేర్కొన్నారు. విశిష్ట అతిథి కేంద్రసాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత 'దండకడియం' తగుళ్ల గోపాల్ మాట్లాడుతూ కొమ్మవరపు కవిత్వంలో అనేక పార్శ్వాలున్నాయని, సామాన్యుని బతుకు చిత్రం ఇందులో కనబడుతుందన్నారు. ఈ కవిత్వం సామాజిక ప్రయోజనాన్ని కాంక్షిస్తుందని తెలిపారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శు కెంగార మోహన్, రఘుబాబు మాట్లాడుతూ వైవిధ్యంగా వస్తువును దర్శించడం, శిల్పంలో నైపుణ్యాన్ని ప్రదర్శించడం కొద్దిమందికే సాధ్యమవుతుందని, అది కొమ్మవరపు విల్సన్ కవికే సాధ్యమని పేర్కొన్నారు. వస్తువును ఎన్నుకోవడం, కవిచూసే దృష్టికోణం, రసోద్దీపనం కలిగించే పతాక స్థాయి, కవిత్వంలో ఎత్తుగడ వంటి ప్రధాన అంశాలు మాత్రమే పాఠకుల హృదయాన్ని తాకుతాయన్నారు. సాహితీ స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవు చక్రపాణి యాదవ్, నాయకులు విజయులు తనగల, కవులు టి వెంకటేష్, మారుతీ పౌరోహితం, డాక్టర్ అరుణ, గుంపుల వెంకటేశ్వర్లు, ఇనాయతుల్లా, ఎవి రెడ్డి, విశ్వనాథరెడ్డి, డా హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నార్థకంగా మారిన సమాచార హక్కు

- పెండింగ్‌లో వేలకొలది కేసులు
- సమాచార హక్కు చట్టం ప్రచార సంస్థ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం అమలు జరగడం లేదని, వేలకొలది కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయని సమాచార హక్కు చట్టం కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం విజయవాడ స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో సమాచార హక్కు చట్టం కార్యకర్తల సమావేశం జరిగింది. రాష్ట్రంలో వేర్వేరు జిల్లాలకు చెందిన కార్యకర్తలు హాజరై తమ అనుభవనాలను, ఎదురవుతున్న ఇబ్బందులు, కేసుల పరిష్కారంలో జరుగుతున్న లోపాలపై చర్చించారు. అనంతరం సమాచార హక్కు ప్రచార సంస్థ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో సమాచార హక్కుచట్టం సక్రమంగా అమలు జరగడానికి కమిషన్ బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. రోజువారీ కేసుల విచారణ తగిన విధంగా లేకపోవడంతో పెండింగ్ కేసులు పెరిగిపోతున్నాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఒక న్యాయమూర్తి రోజుకు 50 నుంచి 100 కేసులు వరకూ విచారణ జరుపుతున్నారని, హైకోర్టు న్యాయమూర్తులతో సమానంగా వేతనాలు పొందే కమిషనర్లు సరిగ్గా విచారణ చేయడం లేదని అన్నారు. కొంతమంది రోజుకు పది కేసులు కూడా విచారించడం లేదని విమర్శించారు. నెలమొత్తంలో విచారించే కేసుల సంఖ్య 40లోపే ఉండటం విచారకరమని తెలిపారు. ఒక్క రెవెన్యూశాఖకు సంబంధించిన కేసులే 3వేలకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం సమాచారం ఇవ్వని అధికారులపై చర్యలు లేకపోవడంతో అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని వివరించారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎస్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. పౌరుల ప్రాథమిక హక్కును అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. సమాచార కమిషన్‌లో కేసుల విచారణ మొదలు, ఉత్తర్వులు వెలువడే వరకూ పారదర్శకత లేదని పేర్కొన్నారు. కేసు నమోదుకు ఫైల్ వెళ్లిన తరువాత ఎన్ని రోజులకు కేసు సంఖ్య కేటాయిస్తారో కూడా తెలియడం లేదని తెలిపారు. కొన్ని సందర్భాల్లో అసంబద్ధ కారణాలతో కేసు నమోదు చేయడం లేదని అన్నారు. రాష్ట్ర సమాచార హక్కు కార్యాలయాల్లో ఇ-ఫైలింగ్ అమలు చేయాలని కోరారు. దీనిపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చినా అమలు జరగడం లేదన్నారు. కొన్ని కేసుల్లో సమాచారం ఇవ్వకపోయినా, అసంబద్ధ సమాచారం ఇచ్చినా వారిపై కమిషన్ చర్యలు తీసుకోకుండానే కేసులు మూసేస్తున్నారని తెలిపారు. మొదటి అప్పీలు లేదని తిప్పి పంపిన కేసుల్లో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కోరారు. ఇప్పటికైనా సమాచార హక్కు చట్టం కమిషనర్లు కేసుల విచారణ సంఖ్యను పెంచాలని కోరారు. దీనిపై గవర్నరు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నజీర్, రాజశేఖరరెడ్డి, సాయికుమార్, దేవదానం, అమన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలిప్పిస్తామని కుచ్చుటోపీ..!

- నకిలీ ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చి టోకరా
- గుత్తిలో కార్యాలయం ఏర్పాటు చేసి రూ.1.60 కోట్లు వసూలు

ప్రజాశక్తి-గుత్తి (అనంతపురం జిల్లా)

ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అమాయకులకు మాయమాటలు చెప్పి గుత్తిలో రూ.కోట్లు వసూలు చేసిన మోసం చేసిన దంపతులు హైదరాబాదుకు ఉడాయించిన ఘటన అనంతపురం జిల్లా గుత్తిలో చోటు చేసుకుంది. తమకు జరిగిన అన్యాయం గురించి ప్రశ్నిస్తే తమకు పెద్దపెద్ద వాళ్లు తెలుసని ఇలాగే వ్యవహరిస్తే ఇంటికొచ్చి చావకొడతామని బెదిరిస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ భాగోతం గురించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం...గుత్తి పట్టణ శివారు కర్నూలు రోడ్డులోని ఓ కాలనీలో రాణి నాగేశ్వరి, సాయి దుర్గాప్రసాద్ దంపతులు ఓ గదిని అద్దెకు తీసుకుని ఎమ్ఎస్.సొల్యూషన్స్ (జాబ్ కన్సల్టెన్సీ) పేరుతో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. తమ ప్రధాన కార్యాలయం హైదరాబాదులో ఉందని నమ్మబలికారు. వాట్సాప్ గ్రూప్‌ను తయారు చేసి నిరుద్యోగ యువకులను ఆకర్షించేందుకు పలు కంపెనీల సంబంధించిన కార్యాలయాల వీడియోలను పోస్ట్ చేసేవారు. నిరుద్యోగులకు సాఫ్ట్‌వేర్‌తో పాటు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మించారు. ఉద్యోగాలకు అవసరమయ్యే విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, వివిధ కళాశాలలకు చెందిన సర్టిఫికెట్లు నకిలీవి వారే సృష్టించేవారు. ఈ నేపథ్యంలో చెర్లోపల్లి కాలనీకి చెందిన జి.మోహన్‌కృష్ణ అనే యువకుడు వారిని ఆశ్రయించాడు. రూ.3.35 లక్షలు ఇస్తే ఉద్యోగమిప్పిస్తామని చెప్పడంతో మోహన్‌కృష్ణ రూ.50 వేలు ఫోన్ పే ద్వారా, రూ.లక్ష హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ద్వారా వారి అకౌంట్‌కు చెల్లించారు. మరో రూ.1.85 లక్షలు రెండు విడతలుగా ఇంటికెళ్లి ఇచ్చారు. నగదు అందుకున్న దంపతులు ఆ యువకుడికి నకిలీ ఉద్యోగ ధ్రువీకరణ పత్రం, ఐడి కార్డు, ల్యాబ్‌టాప్‌ను అందజేసి వర్క్ ఫ్రమ్ హోమ్ చేయాలని చెప్పారు. వార్షిక వేతనం రూ.4.50 లక్షలని నమ్మించారు. ఐదు నెలలపాటు ఆ యువకుడిని ప్రతినెలా రూ.16 వేలు చొప్పున వెబ్‌నెట్ ఇన్ఫోసెస్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీ పేరుతో ఎమ్ఎస్.సొల్యూషన్స్ నిర్వాహకులే వేతనంగా చెల్లించారు. కంపెనీలో చేరిన తరువాత నెలకు రూ.35 వేలు జీతం వస్తుందని చెప్పారు. ఐదు నెలలుగా ఆ యువకుడికి జీతం రాకపోవడంతో అనుమానం వచ్చి రాణి నాగేశ్వరిని, సాయి దుర్గాప్రసాద్‌ను నిలదీశారు. కంపెనీ గురించి ఆరా తీయగా అది ఫేక్ కంపెనీ అని తేలింది. ఇలా ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఒక్కొక్కరితో రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి 86 మంది ఉద్యోగాలు వస్తాయని ఆశతో డబ్బు ఇచ్చి మోసపోయారు. వీరందరి వద్ద నుంచి సుమారు రూ.1.60 కోట్లు వసూలు చేసుకుని మోసం చేసినట్లు సమాచారం. ఇటీవల వీరు గుత్తిలో ఉన్న తమ కార్యాలయం బోర్డు తిప్పేశారు. తమకు జరిగిన మోసంపై బాధితులు పోలీసులను ఆశ్రయించారు. న్యాయం చేయాలని కోరారు.

సెల్‌ఫోన్‌తో కాపీయింగ్

- పట్టుబడ్డ గ్రూప్-1 అభ్యర్థి

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షల్లో ఓ అభ్యర్థి సెల్‌ఫోన్‌తో కాపీయింగ్ చేస్తూ పట్టుబడ్డాడు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం గ్రూప్-1 పరీక్ష రాసేందుకు ఏకంగా పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్‌తో వచ్చాడు. పోలీసులు తనిఖీ చేసినప్పటికీ వారి కళ్లుగప్పి సెల్‌ఫోన్‌ను పరీక్ష కేంద్రంలోకి తీసుకెళ్లాడు. ఫోన్ ద్వారా కాపీ కొడుతూ ఇన్విజిలేటర్‌కు పట్టుబడడంతో అతడిని పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారణ చేపట్టారు. అతడిపై అధికారులు కేసు నమోదు చేశారు.

లంచ్ బాక్సులు అనుమతించాలని అభ్యర్థుల ఆందోళన

క్విస్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. లంచ్ బాక్సులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించకపోవడంతో ఆందోళన చేశారు. సుదూర ప్రాంతాల నుంచి పరీక్షకు హాజరైతే తాము తినటానికి తెచ్చుకున్న ఆహార పదార్థాలను లోపలికి అనుమతించకపోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం లంచ్ బాక్సులు ఒక గదిలో పెట్టుకోవటానికి అధికారులు అనుమతించటంతో ఆందోళన విరమించారు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్ర కుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051
కార్పొరేట్ కార్యాలయం : కొటక్ ఇన్‌ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్‌ఫినిటి పార్క్, జనరల్ ఏ.కే వైద్య మార్గ్, మలాడ్ (ఈ), ముంబాయి-400097 www.kotak.com

వేలం-నోటీసు

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు స్వాధీనపరుచుకొని వేలం వేస్తుంది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేదీ/తర్వాత ఇక్కడ నిర్వహించబడుతుంది:-
తేది: 27-మార్చి-2024, సమయం: ఉ.11.00 గం.లకు, ప్రదేశం: సంబంధిత శాఖ ఆవరణలు

ఎపిపిఎల్ఎపిఎసి	కక్షిదారుని పేరు	రాష్ట్రం	ఉప ప్రదేశం	శాఖపేరు	బరువు (గ్రాములలో)	వేలం తేది
GLN2506985	దాసరి సూర్యనారాయణ	ఎపి	విజయవాడ	కాకినాడ	28.10	27-03-2024 తేదిన/తరువాత
GLN2796449	పసుపులేటి మోహన్ సత్యశ్రీ	ఎపి	విజయవాడ	తణుకు	32.00	27-03-2024 తేదిన/తరువాత
GLN2709949	రెడ్డిపోగు రవి కుమార్	ఎపి	విజయవాడ	కర్నూలు	57.90	27-03-2024 తేదిన/తరువాత
GLN2978371	అడబాల వెంకన్న నాయుడు	ఎపి	విజయవాడ	భీమవరం	23.20	27-03-2024 తేదిన/తరువాత
GLN2947391	అడారి లోకేష్ భాస్కర్	ఎపి	విజయవాడ	రామ్‌నగర్	14.00	27-03-2024 తేదిన/తరువాత
GLN2902811	బచ్చలకూర కమల	ఎపి	విజయవాడ	తెనాలి	32.70	27-03-2024 తేదిన/తరువాత
GLN2807720	బాలె సుబ్బారావు	ఎపి	విజయవాడ	ఏలూరు	20.30	27-03-2024 తేదిన/తరువాత
GLN2834970	బేతిరెడ్డి గీత నాగ శివారెడ్డి	ఎపి	విజయవాడ	తణుకు	38.00	27-03-2024 తేదిన/తరువాత
GLN2778782	భార్గవ రావు వప్పంగి	ఎపి	విజయవాడ	గాజువాక	205.20	27-03-2024 తేదిన/తరువాత
GLN2751163	చిరతనమేటి ఆదిత్య హనుమాన్	ఎపి	విజయవాడ	దానవాయిపేట	8.00	27-03-2024 తేదిన/తరువాత
GLN2816702	దామం ఇబ్రహీం	ఎపి	విజయవాడ	పెనుకొండ	69.50	27-03-2024 తేదిన/తరువాత
GLN3009008	దందుబోయిన భక్త శ్రీరామ తులసీ దాస్	ఎపి	విజయవాడ	భీమవరం	19.60	27-03-2024 తేదిన/తరువాత
GLN2843708	దార చిరందీప్	ఎపి	విజయవాడ	ఏలూరు	10.50	27-03-2024 తేదిన/తరువాత
GLN2837858	దాసరి పవన్ సంతోష్	ఎపి	విజయవాడ	వెంకోజిపాలెం	87.80	27-03-2024 తేదిన/తరువాత
GLN2971452	దేవర సంజయ్ కుమార్	ఎపి	విజయవాడ	తెనాలి	19.80	27-03-2024 తేదిన/తరువాత
GLN2946386	ఎస్సుభగారి శ్రీరంజన్	ఎపి	విజయవాడ	ప్రొద్దుటూరు	84.70	27-03-2024 తేదిన/తరువాత
GLN2789376	జి.రవీంద్ర రెడ్డి	ఎపి	విజయవాడ	పెనుకొండ	79.30	27-03-2024 తేదిన/తరువాత
GLN2995297	గడ్డం నాగేంద్ర రెడ్డి	ఎపి	విజయవాడ	గాయత్రినగర్	11.40	27-03-2024 తేదిన/తరువాత
GLN2995838	గడ్డం నాగేంద్ర రెడ్డి	ఎపి	విజయవాడ	గాయత్రినగర్	24.20	27-03-2024 తేదిన/తరువాత
GLN3010615	గలి శ్రీరామ్	ఎపి	విజయవాడ	కాకినాడ 1	88.10	27-03-2024 తేదిన/తరువాత
GLN3010634	గలి శ్రీరామ్	ఎపి	విజయవాడ	కాకినాడ 1	40.90	27-03-2024 తేదిన/తరువాత
GLN3010649	గలి శ్రీరామ్	ఎపి	విజయవాడ	కాకినాడ 1	23.10	27-03-2024 తేదిన/తరువాత
GLN2985912	గంధం రవికుమార్	ఎపి	విజయవాడ	నెల్లూరు	24.55	27-03-2024 తేదిన/తరువాత
GLN2934734	గరికపాటి రామకృష్ణ	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	42.50	27-03-2024 తేదిన/తరువాత
GLN2847325	గవిడి గణేష్	ఎపి	విజయవాడ	లలితా నగర్	22.90	27-03-2024 తేదిన/తరువాత
GLN3032704	గవిడి గణేష్	ఎపి	విజయవాడ	లలితా నగర్	25.26	27-03-2024 తేదిన/తరువాత
GLN2948900	గుడిపాటి భాను	ఎపి	విజయవాడ	నరసరావుపేట	8.30	27-03-2024 తేదిన/తరువాత
GLN2800347	గుర్రం పద్మజ	ఎపి	విజయవాడ	అనంతపురం	79.50	27-03-2024 తేదిన/తరువాత
GLN2776313	హరిజన గంగాద్రీ	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్డు	47.40	27-03-2024 తేదిన/తరువాత
GLN2829060	ఇంటి ఏసు కుమారి	ఎపి	విజయవాడ	భీమవరం	26.80	27-03-2024 తేదిన/తరువాత
GLN2960497	కలుకులూరి లక్ష్మీ ప్రసన్న	ఎపి	విజయవాడ	తిరుపతి	7.70	27-03-2024 తేదిన/తరువాత
GLN2873730	కామిశెట్టి రాజు	ఎపి	విజయవాడ	తాడేపల్లి గూడెం	41.00	27-03-2024 తేదిన/తరువాత
GLN2838154	కన్నెబోయిన ఆవులయ్య	ఎపి	విజయవాడ	మార్గాపురం	56.80	27-03-2024 తేదిన/తరువాత
GLN2835450	కొరిబిల్లి శ్రీనివాసరావు	ఎపి	విజయవాడ	అనకాపల్లి	53.90	27-03-2024 తేదిన/తరువాత
GLN2795824	కొత్తూరి సుధీర్ పవన్	ఎపి	విజయవాడ	లబ్బీపేట	21.50	27-03-2024 తేదిన/తరువాత
GLN3034802	ఎమ్.వెంకటేశ్వర్లు	ఎపి	విజయవాడ	పలమనేరు	13.60	27-03-2024 తేదిన/తరువాత
GLN3022378	మద్దసాని రాజ	ఎపి	విజయవాడ	కావలి	63.90	27-03-2024 తేదిన/తరువాత
GLN2999402	మద్దుల ఉమా శంకర్	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	6.30	27-03-2024 తేదిన/తరువాత
GLN2762129	మదు శ్రీనివాసరావు	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	14.20	27-03-2024 తేదిన/తరువాత
GLN2784908	మంతెన వి వి సత్యనారాయణ రాజు	ఎపి	విజయవాడ	తాడేపల్లిగూడెం	776.00	27-03-2024 తేదిన/తరువాత
GLN3007401	మోలుగూరి నాగమణి	ఎపి	విజయవాడ	కె టి రోడ్డు	26.30	27-03-2024 తేదిన/తరువాత
GLN2613830	ముల్ల సుభాన్ బాష	ఎపి	విజయవాడ	కర్నూలు	85.70	27-03-2024 తేదిన/తరువాత
GLN3026593	ముప్పిరిశెట్టి సాత్విక్	ఎపి	విజయవాడ	లబ్బీపేట	14.50	27-03-2024 తేదిన/తరువాత
GLN2933806	మురళీ దాసరి	ఎపి	విజయవాడ	భీమవరం	11.60	27-03-2024 తేదిన/తరువాత
GLN2797377	నడిగడ్డ మీరావలి	ఎపి	విజయవాడ	గాయత్రినగర్	51.30	27-03-2024 తేదిన/తరువాత
GLN3007193	నారల చందు శ్రీనివాస్	ఎపి	విజయవాడ	రామ్‌నగర్	42.50	27-03-2024 తేదిన/తరువాత
GLN2901376	నారెళ్ల జగదీష్	ఎపి	విజయవాడ	నెల్లూరు	7.50	27-03-2024 తేదిన/తరువాత
GLN2930730	నీలం రవి	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	103.90	27-03-2024 తేదిన/తరువాత
GLN3023480	నిమ్మ శ్రీనివాసరావు	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	192.80	27-03-2024 తేదిన/తరువాత
GLN2822417	నోరట్మల్	ఎపి	విజయవాడ	తిరుపతి	205.70	27-03-2024 తేదిన/తరువాత
GLN2781383	పి రామమోహనరెడ్డి	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్డు	29.20	27-03-2024 తేదిన/తరువాత
GLN2735200	పాలపర్తి ఎస్ డి ఆర్ ఎన్ సతీష్ కుమార్	ఎపి	విజయవాడ	లబ్బీపేట	56.00	27-03-2024 తేదిన/తరువాత
GLN2902830	పెట్నికోట రామచంద్రుడు	ఎపి	విజయవాడ	కర్నూలు	45.00	27-03-2024 తేదిన/తరువాత
GLN2628640	ఫణి కుమార్ తుమ్మల	ఎపి	విజయవాడ	గాయత్రినగర్	29.10	27-03-2024 తేదిన/తరువాత
GLN2748765	పిల్ల పవన్ కుమార్	ఎపి	విజయవాడ	లలితా నగర్	28.50	27-03-2024 తేదిన/తరువాత
GLN2996076	పోలమరశెట్టి నరేంద్రబాబు	ఎపి	విజయవాడ	రామ్‌నగర్	156.20	27-03-2024 తేదిన/తరువాత
GLN2783911	పోపు సుబ్బిరెడ్డి	ఎపి	విజయవాడ	పెనుకొండ	39.10	27-03-2024 తేదిన/తరువాత
GLN2615364	ప్రఫుల్ల శేఖర్ జాస్తి	ఎపి	విజయవాడ	తెనాలి	59.50	27-03-2024 తేదిన/తరువాత
GLN3034242	రైనేష్ జైన్	ఎపి	విజయవాడ	కాకినాడ 1	17.20	27-03-2024 తేదిన/తరువాత
GLN2996115	రాజేష్ ఆకుల	ఎపి	విజయవాడ	పార్వతీపురం	9.40	27-03-2024 తేదిన/తరువాత
GLN2989689	రావూరి సత్యనారాయణ మూరి	ఎపి	విజయవాడ	పాలకొల్లు	16.10	27-03-2024 తేదిన/తరువాత
GLN3032366	సరికి సంతోష్ కుమార్	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	18.00	27-03-2024 తేదిన/తరువాత
GLN2700270	సీపన ప్రసాద్	ఎపి	విజయవాడ	కాకినాడ 1	52.50	27-03-2024 తేదిన/తరువాత
GLN3031308	షేక్ అస్మా	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	32.20	27-03-2024 తేదిన/తరువాత
GLN3016760	షేక్ ఖాదర్‌బాష	ఎపి	విజయవాడ	నంద్యాల	66.00	27-03-2024 తేదిన/తరువాత
GLN3011466	షేక్.మదార్ వలి	ఎపి	విజయవాడ	అరండల్‌పేట	63.40	27-03-2024 తేదిన/తరువాత
GLN2913501	షేక్ నదీమ్	ఎపి	విజయవాడ	పెనుకొండ	18.20	27-03-2024 తేదిన/తరువాత
GLN2944438	శివ కుమార్	ఎపి	విజయవాడ	కర్నూలు	68.18	27-03-2024 తేదిన/తరువాత
GLN2821749	శ్రీనివాస రావు మిట్టింటి	ఎపి	విజయవాడ	గాయత్రినగర్	19.60	27-03-2024 తేదిన/తరువాత
GLN2802518	సయ్యద్ నవాజ్ బాష	ఎపి	విజయవాడ	పెనుకొండ	28.80	27-03-2024 తేదిన/తరువాత
GLN2761465	తలారి గంగాధర్	ఎపి	విజయవాడ	పెనుకొండ	11.90	27-03-2024 తేదిన/తరువాత
GLN2685961	తెన్నేటి నాగరాజు	ఎపి	విజయవాడ	పాలకొల్లు	24.90	27-03-2024 తేదిన/తరువాత
GLN3010880	తెన్నేటి నాగరాజు	ఎపి	విజయవాడ	పాలకొల్లు	13.40	27-03-2024 తేదిన/తరువాత
GLN2503886	తాడి శివ కుమార్	ఎపి	విజయవాడ	భీమవరం	66.80	27-03-2024 తేదిన/తరువాత
GLN2808846	తోట జ్యోతి	ఎపి	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	15.60	27-03-2024 తేదిన/తరువాత
GLN2837360	తిరుమణి రవికుమార్	ఎపి	విజయవాడ	అమలాపురం	25.39	27-03-2024 తేదిన/తరువాత
GLN2679215	తుంబలి కిరణ్ కుమార్	ఎపి	విజయవాడ	గాజువాక	11.40	27-03-2024 తేదిన/తరువాత
GLN3014546	వి.సుధాకర్	ఎపి	విజయవాడ	తిరుపతి	11.90	27-03-2024 తేదిన/తరువాత
GLN2700830	వి. సరస్వతి	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్డు	44.10	27-03-2024 తేదిన/తరువాత
GLN2909948	వి. శిరీష్ చంద్రారెడి	ఎపి	విజయవాడ	కర్నూలు	52.50	27-03-2024 తేదిన/తరువాత
GLN2989250	వల్లూరు వెంకట సాయి సందీప్ రెడ్డి	ఎపి	విజయవాడ	ప్రొద్దుటూరు	12.60	27-03-2024 తేదిన/తరువాత
GLN2865927	వనుం సత్యశ్రీ పుణ్య	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	30.80	27-03-2024 తేదిన/తరువాత
GLN2715990	యాబాజి పుష్ప	ఎపి	విజయవాడ	గాజువాక	38.10	27-03-2024 తేదిన/తరువాత
GLN2859671	యజ్జల రావు శంకరరావు	ఎపి	విజయవాడ	గాజువాక	48.70	27-03-2024 తేదిన/తరువాత

వేలం తేదిన రెండు ప్రస్తుత ఫోటోగ్రాఫ్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఒరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలం ను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం ప్రక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం యొక్క నియమాలు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.
ఫోన్-9110330228

"మారేదీ మార్పించేదీ,
కదిలేదీ కదిలించేదీ,
పెనునిద్దర వదిలించేదీ
పరిపూర్ణపు బతుకిచ్చేదీ -
కావాలోయ్, నవ కవనానికి.. "

– శ్రీశ్రీ

హంతకుల జాబితాలో మొదటి పేరు

కవిత్వం ఆరిపోయిందని నోరు జారొద్దు
అసలుకే కాళ్ళూ చేతుల్ని పోగొట్టుకున్న ప్రపంచం
ప్రాణాల మీద ఆశను వదిలేసుకుంటుంది

హంతకుల జాబితాలో నన్ను
మొదటి పేరుగా చేర్చడానికి వెనకాడొద్దు
ఇక్కడ కాస్త నీడ దొరికిందని
గుండెను ఆరబెట్టుకోవడం నిజంగా నా తప్పే!

పొగమంచు దట్టమౌతున్న రాత్రుల్లో
వెచ్చదనం మీద ఆశ నన్ను
పదాలతో స్వెటర్లు అల్లిస్తుంది
పొద్దున్నే ఒక కిరణాన్ని
రెప్పల చివర కాటుకలా దిద్దుకుంటాను
చెట్లు రాల్చుకున్న కన్నీళ్ళ మీద
దోసిళ్ళ కొద్దీ మట్టిని చల్లుతాను
విరిగిన కొమ్మ వద్ద
గూడు చెదిరి వణుకుతున్న పిట్టల మీద
ఆకాశాన్ని కప్పివస్తాను
కవిత్వపు వెలుగుతో ఊపిరి నిండిపోతుంది
నిద్ర నటిస్తున్న వాళ్లైతే
ఎప్పుడూ వుండనే వుంటారు

రుతువు కాని రుతువులో
అడుగంటిన బోరు బావి వద్ద
గుప్పెడు తడికోసం వెదికే చెమట చుక్కలకు
మార్కెట్ బయట పారబోసిన
టమాటా బుట్టల్ని గుర్తు చేయొద్దు!
కళ్ళను పోగొట్టుకున్న వాళ్ళు మాత్రమే
చీకటిని ఎక్కువగా తల్చుకుంటారు!

కవిత్వం మహా గడుసు
అవసరానికి ఎవరిలోకైనా దూరి
దాని పంటనది పండించుకుంటుంది!

– సాంబమూర్తి లండ



అవత'రణ'

విశాలమైన ఈ నేల మీద
నిజంగానే అతడు ఒక ప్రత్యేకమైనవాడు
తొలి చూరి తాను ఒంటరివాడే
అయినా ఒక జంటై
అటు పిమ్మట అనేకమై అనంతమై
అతడు
సహస్ర శీర్షాల్తో సహస్ర బాహువుల్తో
ఈ అవని స్థలి మీద అవతరించిన వాడు –

అతడు
ఆకల్తో అన్నం తింటాడు
అన్నమూ పండిస్తాడు
అయితేనేం – అన్నం తిని
ఆకలి తీరిపోయిన వారిలో
ఒకడు అతణ్ణి హత్య చేస్తాడు!
మరొకడు దుఃఖ పడతాడు
ఇంకొకడు ఉదాసీనమౌతాడు

అతడు
ఆలోచనల్తో అప్పు చేస్తాడు
అప్పుగా మిగిలిపోతాడు
అయితేనేం – ఫలం లాక్కొని
అతడి ఫలితం కొల్లగొట్టిన వారిలో
ఒకడు రాజైపోతాడు
మరొకడు సేవకుడై పాడుతుంటాడు
ఇంకొకడు పగటి నిద్ర పోతుంటాడు

అతడు
అన్వేషణల్తో పొలాన్ని ప్రేమిస్తాడు
పొలంలో మమేకమౌతాడు
అయితేనేం – మోసం చేసి
అతణ్ణి మట్టి కిందకి తొక్కేసిన వారిలో
ఒకడు సకల సంపన్నుడౌతుంటాడు
మరొకడు స్వార్థమౌతుంటాడు
ఇంకొకడు కళ్లు, చెవులు, నోరు మూసేసుకుంటాడు

అతడు
తరతరాల అమర యోధుడు
తలగుడ్డ కింద తనువు చాలించేవాడు
తన జీవితంలో
తనదైనదేది మిగలని వాడు
ఒకడు.. మరొకడు .. ఇంకొకడు... ఇంకొకడు...
ఇలా మాయ చేస్తూనే
ఇలా లోపాయికారులౌతూనే
ఇలా అసహ్య రహస్యాలు గానే –

అంతకంతకు అతడు
అన్ని తావుల అన్ని దోవల
క్షేత్ర భూమిలో పరాజితుడై
కర్మభూమిలో కాకి పిండమై
చివరాఖరికి తానే
ఒక వీరోచిత పోరాటమై కదులుతాడు!
ఇక అనేకులు కదులుతారు
ఆయుధాలై కదులుతారు
వాళ్లకి వాళ్ళే మాంత్రికుడి కోట ముట్టడిస్తారు
చీకటి రాత్రిలో
ఒక సూర్యుణ్ణి ముట్టిస్తారు
ఒక మహోదయం తిలకిస్తారు!

– రవి నన్నపనేని
9182181390

నాగలిని ఆయుధంగా మార్చిన కవిత్వం



సమీక్ష

"కవిత్వం నా ఆశ, కవిత్వం నా శ్వాస, కవిత్వం నా అనిర్వచనీయమైన ఆనందం, నేను నిజంగా బతుకుతున్నది కవిత్వం నా ఊపిరి అయ్యాకే, కవిత్వాన్ని అవగాహన చేసుకోవటం నేర్చుకున్నాకే, ఈ ప్రపంచం మొత్తం నాకర్థమై పోయింది..." అంటూ ఎన్నో ఆసక్తికరమైన మానవ, సామాజిక అంశాలమీద, గాఢత, సంక్షిప్తత, విలువైన సాహిత్య సంపదలతో ప్రముఖ కవి కొమ్మవరపు విల్సన్ రావు వెలువరించిన కవితా సంపుటి 'నాగలి కూడా ఆయుధమే..!' ఈ కవిత్వం అక్షరాలతో కాదు, మట్టిని నమ్ముకున్న మనుషుల మనోభావాలతో రాసింది. సామాజిక బాధ్యతను తలపాగాలుగా చుట్టుకున్న కవిత్వం ఇది. కవిత్వ తాత్వికతను తారామండలం దాకా తీసికెళ్లిన కవిత్వం ఇది. చెమటపూల పరిమళాలను సంపూర్ణంగా ఆవిష్కరించిన కవిత్వమిది. "నేను నేనుగా నాలుగు దేహాలై / నాలుగు జీవితాలుగా సంచరిస్తాను..." అంటూ ఈ కవితా సంపుటిలో 69 నాగలి రూపాలకు అక్షరాలతో కవి పదునుపెట్టగా, ధాటిగా, ధీటుగా ప్రవహించిన కవిత్వమిది.

బతుకు బలవంతంగా శిలువ ఎక్కినప్పుడు, కోరికలు చంపుకుని జీవించటం, ఎంతకష్టమో... సంపూర్ణంగా తెలిసిన మనిషి ఈ కవి. "తన ప్రేమతో గాలి గొంతును, మధురమైన పాటగా మలిచే వాడొక్కడే గొప్పవాడు..." అంటూ ఒక తిరుగు లేని తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాడు. ప్రపంచ మానవ చరిత్రను సమగ్రంగా అధ్యయనం చేసిన ఈ కవి రాసిన కవిత్వంలో, చరిత్రలో దారుణంగా అవమానించబడ్డ, అణగారిన జనం తాలూకు ముఖచిత్రాలు సుస్పష్టంగా కనిపిస్తున్నాయి. 'భూమి పొరల్ని చీల్చుకుంటూ, దాస్య విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న దళితయోధులు, చిత్రా చిటికెన పుల్లలై, డప్పు వాయిద్యాలై, జనం గుండెల్లో మొలుస్తున్నారు. మాకోసం మేమై, అందరికోసం మేమై...' అంటూ నినాదాలు చేస్తున్నారు. మరోవైపున భూమిబిడ్డలు, భ్రమల లోకం విడిచి, పిడికిళ్లనెత్తి ఆచరణశీలురై, దేశ ముఖచిత్రానికి కంటిపాపలద్దుతున్న దృశ్యాలు ఈ సంపుటిలో జీవం పోసుకున్నాయి. సూర్యుడ్ని కళ్లల్లో వేసుకుని నిష్క్రమించటం తెలిసిన ఈ కవి, ఒక్కసారి రైతు సోదరుల సమూహాల మధ్య నిలబడి, కర్షకుల నుదుటి మీద రాలుతున్న చెమట చుక్కల్ని ముద్దాడుతూ, తన భరోసాను వారి భుజాల మీద కండువాలా కప్పుతూ అక్షరాయుధమై పహారా కాస్తున్నారు. 'దుక్కి దున్నటమంటే, యుద్ధక్షేత్రంలో పరాక్రమించడం అని తెలిసిన నేలతల్లి బిడ్డడా! అవసరమైనప్పుడు నాగలి కూడా ఆయుధమై శత్రుసంహారం చేస్తుంది కదూ!...' అంటూ... కర్షకుడి దుఃఖాన్ని పసిగట్టడం తెలియని రాజ్యం మీద, రాచరిక నిరంకుశత్వం మీద వెలిబుచ్చిన కవి ఆగ్రహం, ఒక సామాజిక ప్రయోజనానికి హారతులిస్తూ ఈ కవితా సంపుటిలో విశ్వరూపాన్ని సంతరించుకుంటోంది.

కవిత్వాన్ని రాయటం జీవితంలో ఒక అంతర్భాగంగా చేసుకుని, రాసింది పదునుగా, ప్రతిభావంతంగా వుండాలని భావించే ఈ కవి, యుద్ధాన్ని నిరశిస్తూ ప్రపంచ ప్రజల పక్షాన చేరి, "నన్ను నేను నిలువెత్తు జెండాగా ఎగరేసుకుని/ యుద్ధ రహిత ప్రపంచం కోసం/ స్వాగతగీతం పాడుతాను..." అంటూ ప్రపంచ శాంతికోసం తన అక్షరాలను శాంతి కపోతాలుగా మార్చి సాహిత్య గగనాన ఎగురవేస్తున్నాడు. తన సాహిత్యం నిండా నిత్యం పేదలను ప్రేమించే ఈ కవి "అట్టడుగు పొరల్లో ఇంకిపోతూ / పేదరికంలో మ్రగ్గిపోతూ / నిత్యం మరణానికి చేరువయ్యే / నల్ల మల్లెమొగ్గలకోసం / నన్ను నేను కొత్తగా పరిచయం చేసుకుంటూ /కొత్త చిరునామా రాసుకుంటున్నాను...' అంటూ తన భావాలను ధీటుగా ప్రకటిస్తున్నాడు. "కవిత్వమంటే దానికి ఒక గుండె కావాలి, ఆ గుండె కన్నీరు కార్చాలి..." అని భావించే ఈ కవి, తూరుపు గాలిని తన గుండెల్లోకి వొంపుకుంటున్నప్పుడు, అతడొక సజీవ జలపాతంగా మారిపోతూ, రేపటి భావిభారత పౌరులను ఉద్దేశించి "మారకపు విలువ చూడని తల్లి ప్రేమకు నోచుకున్న అదృష్టవంతులు మీరు, ఆదాయ వ్యయాలు చూడని తండ్రి ఆప్యాయతలు పొందిన ధన్యులు మీరు..." అంటూ పిల్లల్ని దీవించి, భవిష్యత్తులో వాళ్ల పాదముద్రలను ఎలా నిలుపుకోవాలో చెప్తుతూ... "ఒక్క నిజం కోసం, శుద్ధమైన నిజం కోసం.. చెప్పేది, చేసేది ఒకటే కావాలిప్పుడు, దేహాలకు దివిటీలు కట్టి, వెతుకులాటలో మీరంతా పదునెక్కాలి. మీ ఆలోచన కాంతిపుంజమై, చూపు కాగడాలా వెలగాలి,...' అంటూ భవిష్యత్తులో ఈ బాల్యానికి అవసరమైన పాఠాలను తన కవిత్వం ద్వారా అందిస్తున్నాడు కవి.

కవిత్వంలో సరికొత్త నిర్వచనాలకు ప్రతీకగా నిలిచే ఈ కవికి మహిళలపట్ల విపరీతమైన గౌరవ మరియాదలే కాదు, వాళ్ల కన్నీళ్లకు చలించిపోయే హృదయం కూడా ఉంది. విధివంచితులై, చిన్న వయసులోనే వితంతువులుగా మిగిలిపోయిన వారిని చూస్తూ... "పసుపు కుంకుమలకు దూరమైన అంచుల్లేని చీరలన్నీ/ ముక్కులు చీదుకుంటూ, గడపలముందే తమను తాము చిదిపేసుకుంటున్నాయి/ ఒంటరిపోరు అనివార్యమై, రెప్పలకింద కన్నీటి కడవల్ని మోస్తున్న మహా సౌందర్యవతులు వారు/ వాళ్ల చీకటిని తరిమేసే వెలుగుకోసం ఎదురుచూస్తున్నాను...' అంటూ వారిపట్ల ఒక తండ్రి హృదయాన్ని కవి తన కవితలో ఆవిష్కరిస్తున్నాడు. రాగాల రెక్కలపై నిత్యనూతన నిశాగీతాల్ని రచిస్తూ, చూపుల చౌరస్తాలో నిలబడి, నాణ్యమైన మనిషితనాన్ని అన్వేషిస్తూ సాగిపోయే కవి.. తన ప్రాణ స్నేహితుడ్ని పరిచయం చేస్తూ... "నా ఆత్మలో అతడింకిపోయాడో / అతని ఆత్మలో నేనింకిపోయానో గాని / ఏదో తెలియని ఊహ ఒకటి నాలో ఊపిరి పోసుకొని మౌనినైనప్పుడు / నా మౌనానికి మాటలు కూర్చిన నాయకుడు వాడే / అతను నా పక్కనుంటే చాలు, ఆ దినమంతా నాకు వెలుగుల పండగే..." అంటూ, మిత్రుడ్ని మళ్లీ, మళ్లీ గుర్తుచేసుకుంటూ అద్భుతమైన భావవ్యక్తీకరణతో వెలువరించిన ఆ కవిత, చాలాకాలం పాఠకులకు గుర్తుండిపోతుంది.

"ఇప్పుడు మనిషే / చెట్టులా చరిత్ర సష్టిస్తున్న కాలం కదూ!..." అంటూ ప్రారంభ వాక్యాలతో ఆకట్టుకుంటున్న 'చివరి రోజుపై సంతకం' కవిత, పాఠకుల్ని ఎంతగానో ఆలోచింప చేస్తుంది. అన్ని దానాలలోకెల్ల అత్యుత్తమ దానం "అవయవదానమని" ఈ లోకానికి మరోసారి కవి గుర్తు చేస్తూ... "నెత్తుటి చమురుతో తడిచిన దేహపు వత్తిని/ మరో జీవితం కోసం ప్రాణవాయువును చేస్తాను..." అంటూ, అవయవదానానికి ఒక సరికొత్త నిర్వచనాన్ని ఇస్తున్నారు.

ఉద్దండులైన కొందరు సాహితీవేత్తలను కీర్తిస్తూ అందించిన కవితలు, వెన్నెల్లో విరబూసిన కలువ రేకుల్లా పాఠకులతో సహవాసం చేస్తున్నాయి. "నిత్యం నా ఆలోచనలకు చమురైనవాడు ఆయనే... దేహఖడ్గాన్ని ధరించిన సహజ సంతకం ఆయనే...' అంటూ పచ్చటి వేపచెట్టులా నిలబడి, పసిబిడ్డ నవ్వుతో కనిపించే కె.శివారెడ్డి గారిని పరిచయం చేశాడు. "కీర్తికోసం ఆరాటపడని పచ్చి పల్లెటూరి పెద్ద మనిషి ఆయన, సామాజిక న్యాయసూత్ర స్ఫూర్తి ప్రదాత, నిలువెత్తు జీవితంగా నడిచే సజనల మొదటి వరుసలో మొదటి వారు ఆయనే..." అంటూ, బహుముఖీన సాహిత్య సజనకారుడు, కొలకలూరి ఇనాక్‌ని ఉద్దేశించి పలికిన మాటలు పసిడి పలుకుల్లా మిగిలిపోతున్నాయి. "ఆకాశమంత కనికరపు ఆయుధాన్ని నా దేహక్షేత్రం మీద నిలబెట్టి, కాలంతోపాటు పరుగెత్తే నమ్మకాన్నిచ్చి, నన్ను సచేతనం చేసింది ఆ మహానుభావుడే..." అంటూ, తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దాశరథి రంగాచార్యని కీర్తించారు.

ఈ కవితా సంపుటిని పూర్తిగా మనం చదివాక కవి తాలూకు తత్వం మనకు పూర్తిగా బోధపడుతుంది. విశ్రాంతి ఎరుగని హృదయపు కదలికల్ని ఆయనలో మనం గమనించవచ్చు. నాలుగు గోడలమధ్య గాలిని బంధించి శూన్యంలో నఖచిత్రాలను ఆయన గీస్తాడు. నాలుగు మొక్కజొన్న పొత్తులను ముందేసుకొని ఏ పొత్తులో ఎన్నెన్ని గింజలు ఉన్నాయో లెక్కిస్తూ, కాలాన్ని మైనపు బొమ్మలా కరిగిస్తాడు. ఆయనకు జీవితమంటే చెమట చుక్కతో మొలిచిన పాటకు బాణీ, కన్నీటి చెమ్మతో పదునెక్కిన ఓ ఋతుసంగీతం. ఈ సంపుటిలోని కవిత్వ సారం, మన మనసుల మీద ఆరబెట్టుకున్నాక, కవులంటే కణకణమని మండే అగ్నికణాలని, కవితో మాట్లడటమంటే సూర్యుడితో మాట్లాడటమే నని తెలిసిపోతుంది.

కాలంతో పాటు నిలిచిపోయే ఈ కవితా సంపుటిలో మానవలోకానికి, మనుషుల మనస్తత్వానికి సంబంధించిన సమస్త విషయాలు వున్నాయి. మనుషుల బలాలు, బలహీనతలు, సమస్యలు, ఆ సమస్యలకు పరిష్కారాలు, వర్తమానాన్ని తూకంవేసే సత్యాలు, రేపటి భవిష్యత్తు దీపాలు వెలగటానికి అవసరమైన తైలాలు, ఇలా ఎన్నో ఎన్నెన్నో సామాజిక, మానవ జీవిత అంశాలు ఈ సంపుటిలో చోటుచేసుకున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఒక అద్భుతమైన కవిత్వ సౌందర్యం ఈ కవితా సంపుటిలో వుంది. మరో మాటలో చెప్పాలంటే నిబద్ధతకు కట్టుబడిన ఒక కవి.. తన భావాలను విత్తనాలుగా చల్లి విస్తారంగా పండించిన కవిత్వపు పంట ఈ కవితా సంపుటిలో వుంది.

– డాక్టర్ కె.జి.వేణు
98480 70084

స్మృతిపథంలో మెరిసిన వెలుగుల జడి!

పుస్తకం

ఎవరైనా ఎందుకు తమ జ్ఞాపకాల్ని గ్రంథస్థం చేయాలి? యే వ్యక్తి జ్ఞాపకాలైనా సామాజిక అనుభవాల, అనుభూతుల సమాహారమే. సమాజం(లో) లేని వ్యక్తిని ఊహించలేం. వ్యక్తి మేధస్సు కూడా సమిష్టి ఆస్తి. అలానే వైయక్తిక అనుభవాలు కూడా సామాజిక ఆస్తినే!

ప్రొఫెసర్ హరగోపాల్ ఈ పుస్తకానికి ముందుమాట రాస్తూ ఈ పుస్తకం 'హిస్టరీ ఫ్రమ్ బిలో' కోవకు చెందిందన్నారు. సామాజిక చలనాన్ని అర్థం చేసుకోవడానికి విశ్లేషణాత్మకంగా రాయాల్సిన అవసరాన్ని వక్కాణించారు. సామాజిక జీవన వైవిధ్యాలను చిత్రించే రచనే నిజమైన జ్ఞాపకాలు అవుతాయంటారు. తనకు ఈ ప్రాంతంతో ఉన్న అనుభవాలను నెమరేసుకుంటూ, రచయిత ఫోటోగ్రాఫిక్ మెమరీని చూసి ఆశ్చర్యపోతారు. చరిత్రతో ముడిబడ్డ ఎన్నో జ్ఞాపకాల సాపత్యాలనూ, తనకు కూడా అనుభవైకవేద్యమైన విశేషాలనూ ముందుమాటలో పదిలపరిచారు.

వకుళాభరణం రామకృష్ణ ఇవి వనపర్తికి మాత్రమే పరిమితమైనవి కావనీ, గ్రామీణ సామాజిక ముఖచిత్రాన్నీ, ఆ పునాదుల మీదే నిర్మించుకున్న పట్టణాల, విశాల సమాజాల సమిష్టి జీవితాన్నీ, గత చరిత్ర ఆనవాళ్లుగా చిత్రించిన జ్ఞాపకాలనీ, ఐదారు దశాబ్దాల కాలం నాటి జ్ఞాపకాల పొరల్లో భద్రంగా నిక్షిప్తమైన వాటిని వెలికితీసేందుకు రచయిత ఎంత గానో శ్రమించారనీ, ఇది అందరి వల్లా సాధ్యమయ్యే పని కాదనీ, సామాజిక జీవనంలో ఎంతగానో తలమునకలైతే తప్ప, ఇంత గాఢమైన అనురక్తితో ఆనాటి జీవిత అనుభవాలను ఇంత వాస్తవికంగా, ఇంత వైవిధ్యంగా, ఇంత లోతుగా, ఇంత తాజాగా విశ్లేషించటం సాధ్యం కాదనీ ప్రశంసించారు.

సామాజిక పరిశీలన లేని వైయక్తిక అనుభవాలను గ్రంథస్థం చేయాల్సిన అవసరం లేదని సాధారణ మార్క్సిస్టు అవగాహన చెబుతుంది. జర్నలిస్టుగా, మార్క్సిస్టు సైద్ధాంతిక అవగాహన మెండుగా వున్న రాఘవ శర్మ గారి 'వనపర్తి ఒడి' అంతులేని జ్ఞాపకాల ఉరవడి. అటక మీద భద్రంగా దాచుకున్న అపరూప ఛాయాచిత్రాల్ని అర్ధ శతాబ్దం తర్వాత దుమ్ము దులిపి స్వచ్ఛంగా అందించిన అనుభవాల గని. చారిత్రిక పుటల కెక్కని అనేకానేక విశేషాల తవ్వితీత. ఆ నగరంతో తనకున్న భావోద్వేగాలనూ, బాల్య చాపల్యాలనూ, సామాజిక ఆర్థిక కోణాలనూ స్పృశిస్తూ ఒక మానవ సామాజిక పరిశోధకుడిగా సమాజంతో తాను తాదాత్మ్యం పొందిన అనేక అనుభవాలను బహుముఖాలుగా విశ్లేషించి, ఒక వైయక్తిక అనుభవ రచనకు సైతం సామాజిక ప్రయోజనం ఎంత అవసరమో చెప్పే ప్రయత్నం చేశారు.

గత కాలపు రాచరికపు స్మృతి చిహ్నంలా వనపర్తి నడిబొడ్డున కృంగి శిథిలమై ఒకనాటి చారిత్రక ఆనవాలుగా నిలబడిన రాజా రామేశ్వరరావు ప్యాలెస్ చుట్టూ అల్లుకున్న అనుభవాలూ, యవ్వనోద్రేకాలనే కాకుండా చారిత్రక ఘటనలకు సాక్ష్యంగా వుండే అనేక సందర్భాలని ఉటంకించారు. రామేశ్వర్ రావు జమీందార్ గొప్ప హృదయంతో తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతు తెలపడం, వారసత్వంగా వచ్చిన ఆ ప్యాలెస్‌ని నెహ్రూ పాలిటెక్నికల్ కాలేజీగా మార్చటం లాంటి అనేక విశేషాలను అక్షరబద్ధం చేశారు. ఆ కాలపు సామాజిక వ్యవస్థలో సాధారణ ప్రజానీకం ఎన్ని కడగండ్లు పడుతున్నారో, గడచిన ఆ జీవితపు వేదనలకు ఇపుడున్న సమాజంలో ఏమైనా పరిష్కారం దొరికిందా, అది నిజంగా సామాజిక అభివృద్ధేనా, సమాజం నిజంగానే ముందుకెళుతుందా, సంపద పోగేసి పెట్టే శ్రమజీవుల జీవితంలో అభివృద్ధి ఏ మేరకు జరిగిందీ అనే కోణంలో కూడా తరచి చూశారు. అణిచివేతకు గురయ్యే వర్గాల జీవన చిత్రాలు ఇప్పటికీ మారని సమాజ చిత్రమే కళ్లకు కడుతుందని వాపోతారు. నాటి బకెట్లతో మలం ఎత్తిపోసే పాకీశ్రామికులు రోబో యుగంలో కూడా కొనసాగటం మానవీయతకు అర్థం తెలియని నేటి సమాజ దుష్కృత్యాలకు పరాకాష్ట. (రోబోలతో అన్ని పనులూ చేయిస్తారు. కానీ మానవ మలాన్ని ఎత్తే రోబో మాత్రం వాళ్లకు గుర్తుకు రాదు!) శర్మ గారి మెమరీలో ఇటువంటి పాకీ శ్రామికులూ, రోడ్ల వెంట బతుకీడ్చుకు వెళ్లే బడ్డీ కొట్లవాళ్ళూ, చిన్ని చిన్ని వ్యాపారాలు చేసుకుంటూ పొట్ట గడవని అనేక ముస్లిం కుటుంబాల వాళ్ళూ ఎందరో ఎదురవుతారు. ఇతిహాసపు చీకటి కోణంలో ఇప్పటికీ మిగిలి ఉన్న శిథిల జీవితాలనే కాకుండా, చెక్కుచెదరని ఆనవాళ్లుగా శిథిలాల రూపంలో మిగిలి ఉన్న అనేక కట్టడాలను కూడా స్మృతి పొరల్లో నుంచి వెలికి తీస్తారు. రాజా నగర్ శివాలయంతో పాటూ, పీర్లగుట్ట, తిరుమలయ్య గుట్ట, రామా టాకీస్, జగదీష్ టాకీస్, గుండు బావి ఇంకా అనేక ప్రాచీన అవశేషాల్ని పొదివి పట్టి వాటి ఛాయాచిత్రాలను కూడా అందించే ప్రయత్నం చేశారు.

ప్రముఖ పాత్రికేయులు ఎం. రాఘవాచారి గారు, అంతరంగపు హృదయ వీణను రాఘవ శర్మ గారెంత మృదు మధురంగా మీటారో వారి చివరి పలుకుల్లో హృద్యంగా చెప్పారు. విజయ్ కుమార్, రాజశేఖర రాజు, నిమ్మగడ్డ శ్రీనివాస్, శ్రీరామ్ కిషోర్, కొత్తపల్లి రవిబాబు, కెఎల్ నరసింహం, విజయశ్రీ, గుండోజు యాదగిరి, ఆలూరి వెంకటేశ్వరరావు వంటి మరికొందరి అనుభవాలూ, అనుభూతులూ ఈ అనుభూతుల గ్రంథస్తం ఎంత అద్భుతంగా జరిగిందో వివరించే ప్రయత్నం చేశాయి.

మొత్తంగా రాఘవ శర్మ గారి 'వనపర్తి ఒడి' అనేకానేక అనుభూతుల సవ్వడి. అర్ధ శతాబ్దపు వెనుకటి ఒక తెలంగాణ టిపికల్ గడీ చుట్టూ పెనవేసుకుపోయిన వైవిధ్యపు జీవితాల బడి. తెలంగాణ గడ్డ మీద యే బడిలో పంతుళ్లైనా అవే కోదండాలు, అవే చింత బరికలు, అవే మట్టి పలకల అరగదీసుడు. స్మృతి పథంలో ఎప్పటికీ చెక్కుచెదరకుండా నిలిచి పోయే అమ్మ విమలాదేవి గారినీ, డాక్టర్ బాలకృష్ణయ్య గారినీ, చంద్రమౌళి సార్‌నీ జ్ఞాపకం చేసుకున్న తీరు సమున్నతంగా ఉంటుంది. ఈ పుస్తకం కావల్సిన వాళ్లు రచయిత (94832 26180)తో నేరుగా సంప్రదించవచ్చు.

– వి.విజయకుమార్
85558 02596

ఆమె + నేను = ఓ కవిత

రెండు సర్పాల పెనుగులాట
తర్వాత
తెల్లారుతుంది
పక్షులెగిరి పోతాయ్
చెట్టు మేల్కొంటుంది
కవిత
ప్రారంభ సమయం!

ఆమె
అంట్లు తోముతుంది
నేను ప్రశ్నల్లాంటి
ఆశ్చర్యార్థకాలాంటి గరెటలను
గిన్నెల స్టాండులో పెడతాను
వాక్యాలు వాక్యాలు సాగుతూ

ఉంటాయ్

ఆమె
ఎసరు పొయ్యి మీద
పెడుతుంది
అక్షరాల లాంటి బియ్యాన్ని
కడిగి
నేను ఎసెట్లో పోస్తాను
మెతుకు ఉడుకుతున్న శబ్దం
వాక్యాల్లో ప్రవేశిస్తుంది

ఆమె పోపు పెట్టే లోపు
నేను కూరగాయలు
తరుగుతాను
మసలుతున్న పులుసు
పరిమళం
పదాల వెంట సాగుతూ
ఉంటుంది

ఆమె
బట్టలుతుకుతుంది
నేను శీర్షికలాంటి
క్లిప్పులు పెడతాను
కవిత పూర్తి అవుతుంది!

– డాక్టర్ గోపాల్ సుంకర
94926 38547

కవిత 2023 కోసం ...

సాహితీమిత్రులు, విజయవాడ నుంచి ప్రతి సంవత్సరం కవిత వార్షికలు వెలువడుతున్న విషయం తెలిసిందే! ఈ సంవత్సరం మే 1న వెలువడబోయే కవిత 2023 కోసం కవితల ఎంపిక జరుగుతోంది. మా దృష్టికి రాని కవితల కోసం ఆహ్వానం పలుకుతున్నాం. మీరు పంపే కవితలు 2023 జనవరి నుంచి డిసెంబర్ మధ్య ఏదైనా ప్రింట్ లేదా ఆన్ లైన్ పత్రికలలో ప్రచురితమైనవై ఉండాలి. ఎంపికపై తుది నిర్ణయం సంపాదకులదే. మీ కవితల సాఫ్ట్ కాపీని editor kavita 2023@gmail.com కు మార్చి 30వ తేదీలోగా మెయిల్ చెయ్యగలరు.

– విశ్వేశ్వరరావు, సాహితీమిత్రులు, 93929 71359

21న తిరుపతిలో 'నాగలి కూడా ఆయుధమే..!' పరిచయ సభ

ప్రముఖ కవి విల్సన్ రావు కొమ్మవరపు రచించిన కవితా సంపుటి పరిచయ సభ ఈ నెల 21వ తేదీ సాయంత్రం 4 గంటలకు తిరుపతిలోని యూత్ హాస్టల్‌లో జరుగుతుంది. తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగే ఈ సభకు శ్వేత సంచాలకులు భూమన్ ముఖ్య అతిథిగా హాజవుతారు. ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లు పుస్తక పరిచయం చేస్తారు. ఈ సభలో డా. వై.సుభాషిణి, ఆర్.సి.కృష్ణస్వామిరాజు, పల్లిపట్టు నాగరాజు, డా.కొత్వాలు అమరేంద్ర, కవి కొమ్మవరపు విల్సన్ రావు పాల్గొంటారు.

24న ప్రపంచ కవితా దినోత్సవ సభ

కవిసంధ్య, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మార్చి 24, ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు రవీంద్ర భారతి సమావేశ మందిరంలో ప్రపంచ కవితా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా కవిత్వంపై కొప్పర్తి ప్రత్యేక ప్రసంగం, కవితల పోటీ బహుమతుల ప్రదానం, కవిసంధ్య పత్రిక, కవిత్వ గ్రంథాల ఆవిష్కరణ, కవి సమ్మేళనం ఉంటాయి. శిఖామణి అధ్యక్షతన జరిగే సభలో కొలకలూరి ఇనాక్, కె. శివారెడ్డి, మామిడి హరికృష్ణ, శీలా సుభద్రా దేవి, సుధామ, ఆంజనేయ శర్మ, సి. ఎస్. రాంబాబు, చల్లా రామఫణి పాల్గొంటారు.

– దాట్ల దేవదానం రాజు

నెచ్చెలి-2024 కథా, కవితా పురస్కారాల పోటీలు

నెచ్చెలి 5వ వార్షికోత్సవం (జూలై 10, 2024) సందర్భంగా నిర్వహిస్తున్న ద్వితీయ కథా, కవితా పురస్కార పోటీలకు రచనలకు ఆహ్వానం! కథలకు మొదటి బహుమతి (ఉత్తమ కథా పురస్కారం)– రూ.3000, ద్వితీయ బహుమతి రూ.2000, తృతీయ బహుమతి రూ.1000 ఉంటాయి. కవితలకు మొదటి బహుమతి (ఉత్తమ కవితా పురస్కారం)– రూ.1500, ద్వితీయ బహుమతి రూ.1000, తృతీయ బహుమతి రూ.750 ఉంటాయి. సాధారణ ప్రచురణకు 20 కథలు, 20 కవితలు స్వీకరించబడతాయి. ఇవి 'నెచ్చెలి'లో జూలై నెల నుండి నెలనెలా ప్రచురింపబడతాయి. కథలు వర్డ్ ఫైల్ లో పది పేజీలకు మించకుండా, కవితలు వర్డ్ ఫైల్ లో 2 పేజీలకు మించకుండా తప్పనిసరిగా యూనికోడ్ లో ఉండాలి. ఒక్కొక్కరు ఒక్క కథ (లేదా) ఒక కవిత– ఏదైనా ఒక్కటి మాత్రమే పంపాలి. ఈ–మెయిలు మీద 'నెచ్చెలి–కథ–కవితల పోటీ–2024కి' అని రాసి editor@neccheli.com కు పంపాలి. రచనలు చేరవలసిన ఆఖరుతేదీ మే 10, 2024.

– డా.కె.గీత, సంస్థాపక సంపాదకులు, నెచ్చెలి

ఎస్ వెంకటేశన్ ఆర్ సచిదానందం

తమిళనాడులో 2 స్థానాలకు సిపిఎం అభ్యర్థుల ప్రకటన

- మదురైకి సాహిత్య అకాడమీ గ్రహీత ఎస్ వెంకటేశన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తమిళనాడులో సిపిఎం పోటీ చేసే రెండు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. సిపిఎం తమిళనాడు రాష్ట్ర కమిటీ రెండు లోక్‌సభ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటిస్తూ ప్రకటన విడుదల చేసింది. మదురై నుంచి సాహిత్య అకాడమీ గ్రహీత, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, సిట్టింగ్ ఎంపి ఎస్ వెంకటేశన్‌ను మళ్లీ బరిలోకి దింపింది. దిండిగల్ నియోజకవర్గం అభ్యర్థిగా దిండిగల్ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆర్ సచిదానందం పోటీ చేయనున్నారు.

సియుఇటి-యుజి పరీక్ష తేదీల్లో మార్పు లేదు : యుజిసి చీఫ్

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటికీ.. కామన్ యూనివర్శిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సియుఇటి) యుజి పరీక్ష తేదీల్లో ఎలాంటి మార్పు ఉండదని యుజిసి చైర్మన్ జగదీష్ కుమార్ ఆదివారం ప్రకటించారు. సియుఇటి-యుజి పరీక్షలను ముందుగా విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది మే 15, మే 31 మధ్య యథావిధిగా నిర్వహిస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం తేదీ షీట్ విడుదల చేయనున్నట్లు తెలిపారు.

కేజ్రీవాల్‌కు మరోసారి ఇడి సమన్లు

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఆదివారం మరోసారి సమన్లు జారీ చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈ నెల 21న విచారణకు హాజరుకావాలని ఆదేశించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. కేజ్రీవాల్‌కు ఇడి సమన్లు జారీ చేయడం వరుసగా ఇది తొమ్మిదోసారి. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) కింద కేజ్రీవాల్ వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు తొమ్మిదవసారి సమన్లు జారీ చేసినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో సమన్లకు కేజ్రీవాల్ స్పందించడం లేదంటూ ఢిల్లీ కోర్టులో ఇడి రెండు ఫిర్యాదులు నమోదు చేసింది. ఈ ఫిర్యాదులపై విచారణ సందర్భంగా కేజ్రీవాల్ కోర్టు ముందు శనివారం హాజరయ్యారు. చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఆయనకు బెయిల్ మంజూరు చేశారు. ఆ మరుసటి రోజే ఇడి తొమ్మిదోసారి కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేయడం గమనార్హం. ఇదే కేసులో బిఆర్‌ఎస్ నేత కె.కవితను రెండు రోజుల క్రితం ఇడి అధికారులు అరెస్ట్ చేశారు.

టిఎం కృష్ణకు సంగీత కళానిధి

- నీనా ప్రసాద్‌కు నృత్య కళానిధి

చెన్నై : మ్యూజిక్ అకాడమీకి చెందిన సంగీత కళానిధి అవార్డు 2024కు ప్రముఖ కర్ణాటక గాయకులు, వయొలిస్టు టిఎం కృష్ణ ఎంపికయ్యారు. మ్యూజిక్ అకాడమీ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఇటీవల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది నృత్య కళానిధి అవార్డును డాక్టర్ నీనా ప్రసాద్‌కు అందజేయాలని కమిటీ నిర్ణయించింది. సంగీత కళా ఆచార్య అవార్డులను మృదంగ వాద్యకారుడు పరసాల రవి (వి.రవీంద్ర నాయర్), వయొలిస్టు గీతా రాజాకు అందజేయాలని నిర్ణయించింది. టిటికె అవార్డులను తిరువైయ్యారు బ్రదర్స్‌గా పేరుగాంచిన ఎస్. నరసింహన్, ఎస్ వెంకటేశన్‌లకు ప్రకటించారు. వయొలిస్టు హెచ్.కె. నరసింహమూర్తికి కూడా టిటికె అవార్డును ఇవ్వనున్నారు. మ్యూజికొలజిస్టు అవార్డును డాక్టర్ మార్గరేట్ బస్టిన్‌కు ప్రకటించారు.

నమాజ్ చేస్తుంటే..

నలుగురు విదేశీ విద్యార్థులపై దాడి

- ఇద్దరి పరిస్థితి ఆందోళనకరం
- 'జై శ్రీరామ్' నినాదాలు చేస్తూ దుండగుల దుశ్చర్య
- గుజరాత్ యూనివర్సిటీ హాస్టల్‌లో ఘటన

దాడి చేస్తున్న మూక, ధ్వంసమైన హాస్టల్ గది, వాహనాలు

గాంధీనగర్ : అహ్మదాబాద్‌లోని గుజరాత్ యూనివర్సిటీ అంతర్జాతీయ బాలుర హాస్టల్‌లో రంజాన్ సందర్భంగా నమాజ్ చేస్తున్నందుకు శనివారం అర్ధరాత్రి ఒక గుంపు దాడి చేయటంతో నలుగురు విదేశీ విద్యార్థులు గాయపడ్డారు. దీనిని హిందూత్వ శక్తుల దాడిగా కొందరు విద్యార్థులు, సాక్షులు చెప్తున్నారు. ఘటనపై పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వీరిలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు విద్యార్థులు ఆస్పత్రిలో కోలుకుంటున్నారనీ, వారి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదని చెప్పారు. ఘటన గురించి తెలుసుకున్న అహ్మదాబాద్ పోలీస్ చీఫ్ జిఎస్ మల్లిక్.. గుజరాత్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నీర్జా గుప్తా ఆదివారం ఉదయం హాస్టల్‌కు చేరుకున్నారు. అనంతరం వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ.. దాడికి పాల్పడిన ఇరు గ్రూపుల మధ్య గతంలో కొంత ఉద్రిక్తత చోటుచేసుకున్నట్టు తెలుస్తున్నదని చెప్పారు.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆఫ్ఘనిస్తాన్, ఉజ్బెకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు చెందిన విద్యార్థులు గుజరాత్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ బాలుర హాస్టల్ బ్లాక్-ఎలో నిర్ణీత ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి తరావీ నమాజ్ చేస్తున్నారు. ఆ సమయంలో వారిపై దాడి జరిగింది. ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. కొంతమంది వ్యక్తులు ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేస్తున్నట్టు కూడా వీడియోల్లో కనిపించింది.

పోలీసు కమిషనర్ మాలిక్ మీడియాతో మాట్లాడుతూ.. రాత్రి 10.30 గంటల ప్రాంతంలో విదేశీ విద్యార్థులు నమాజ్ చేస్తున్నప్పుడు 20-25 మంది అక్కడ ఎందుకు ప్రార్థనలు చేస్తున్నారంటూ బెదిరించారు. ఆ తరువాత వారిపై దాడికి దిగారని వివరించారు. "రాత్రి 10.51 గంటలకు పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందింది. రాత్రి 10.56 గంటలకు పిసిఆర్ వ్యాన్ సంఘటనా స్థలానికి చేరుకున్నది" అని మాలిక్ చెప్పారు. సంఘటనను తీవ్రంగా పరిగణించామని, కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు తొమ్మిది బృందాలను ఏర్పాటు చేశామని, ఒక నిందితుడిని గుర్తించామని చెప్పారు.

జమాల్‌పూర్ ఖాడియాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇమ్రాన్ ఖేదావాలా మాట్లాడుతూ.. "రాత్రి 10.30 గంటలకు నమాజ్ సమయంలో 'జై శ్రీరాం' నినాదాలు చేస్తూ దాదాపు 30 మంది దుండగులు ఆ ప్రాంతంలోకి ప్రవేశించి విద్యార్థులపై దాడి చేశారని తెలిపారు. గాయపడిన నలుగురు విద్యార్థులలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అన్నారు. హాస్టల్ సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలోనే ఈ ఘటన జరిగిందని ఖేదావాలా తెలిపారు.

రాజ్యాంగాన్ని మార్చేంత ధైర్యం బిజెపికి లేదు

- రాహుల్ గాంధీ

ముంబై కుర్లాలో జోడో న్యాయ్‌యాత్రలో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ

ముంబయి : బిజెపిది హడావుడి మాత్రమేనని, రాజ్యాంగాన్ని మార్చేంత ధైర్యం లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. రాజ్యాంగ సవరణలకు, అవసరమైన మార్పులకు పార్లమెంటు ఉభయ సభల్లో తమ పార్టీకి మూడోవంతు మెజార్టీ అవసరమని బిజెపి ఎంపి అనంత్‌కుమార్ హెగ్డే ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆదివారం ప్రియాంకగాంధీతో కలిసి ముంబయిలో 'జోడో న్యాయ్ సంకల్ప్ పాదయాత్ర' నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. సత్యం, ప్రజల మద్దతు తమవైపే ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం జరుగుతోన్న యుద్ధం బిజెపి, కాంగ్రెస్‌ల మధ్య మాత్రమే కాదని, రెండు సిద్ధాంతాల మధ్య పోటీ నెలకొందని అన్నారు. అధికారం మొత్తం ఒకే దగ్గర ఉండాలని ఆ పార్టీ కోరుకుంటోందని, అధికార వికేంద్రీకరణ జరగాలని, ప్రజల గొంతుకను వినిపించాలని తాము భావిస్తున్నామని తెలిపారు. జ్ఞానం ఒకరి దగ్గరే ఉంటుందని, రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు జ్ఞానం ఉండదని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు భావిస్తున్నాయని విమర్శించారు. ఓ వ్యక్తి ఐఐటి డిగ్రీ పొందినంత మాత్రాన అతను రైతు కంటే ఎక్కువ తెలివైనవాడని కాదని రాహుల్ గాంధీ అన్నారు. జనవరి 14న మణిపూర్‌లో ప్రారంభించిన భారత్ జోడో న్యాయ్ యాత్రను 63వ రోజైన శనివారం సాయంత్రం ముంబయిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్మకం 'ఛైత్యభూమి' వద్ద ముగించారు. ఈ సందర్భంగా అంబేద్కర్‌కు నివాళులర్పించారు. రాజ్యాంగ ప్రవేశికను చదివారు.

నమాజ్ చేస్తుండగా ఎస్‌ఐ దాడిపై నివేదిక ఇవ్వండి

- ఢిల్లీ పోలీసులకు కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : దేశరాజధానిలో నమాజ్ చేస్తుండగా ముస్లిములపై ఎస్‌ఐ దారుణంగా దాడికి పాల్పడిన ఘటనపై మే 1లోగా నివేదిక ఇవ్వాలని ఢిల్లీలోని ఒక కోర్టు డిసిపిని ఆదేశించింది. ఢిల్లీలోని మక్కీ జామా మసీదు సమీపంలోని ఇంద్రలోక్ ప్రాంతంలో రోడ్డుపై ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం ప్రార్థనలు చేస్తున్న ముస్లిములను స్థానిక ఎస్‌ఐ మనోజ్ తోమర్ కాలితో తన్నాడు. వారిని తన్నడం, తొక్కడం, వారు ఉపయోగించే చాపలను తొక్కడానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దేశవ్యాప్తంగా ఈ ఘటనపై ఆగ్రహావేశాలు వ్యక్తమవడంతో ఉన్నతాధికారులు ఎస్‌ఐ మనోజ్‌తోమర్‌ను సస్పెండ్ చేశారు. ఢిల్లీలోని తీస్ హజరీ కోర్టులో న్యాయవాది ఫరజ్ ఖాన్ ఈ ఘటనపై పిటీషన్ వేశారు. ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడంతోపాటు సమాజంలో సామరస్యాన్ని, శాంతిని ఈ ఘటన భంగపరిచిందని పేర్కొన్నారు. నిందితులపై విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పిటీషన్‌ను స్వీకరించిన కోర్టు విచారించింది. ఈ ఘటనపై మే 1లోగా నివేదిక ఇవ్వాలని, నిందితుడిపై తీసుకున్న చర్యలు కూడా వివరించాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించింది.

సిఎఎపై స్టే కోరుతూ సుప్రీంలో కేరళ పిటిషన్

న్యూఢిల్లీ: సవరించిన పౌరసత్వ చట్టం (సిఎఎ) అమలుపై స్టే విధించాలంటూ కేరళ ప్రభుత్వం మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సిఎఎ వివక్షాపూరితం, రాజ్యాంగ మౌలిక సూత్రాల్లో ఒకటి అయిన లౌకికవాదానికి విరుద్ధం అని కేరళ ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. సవరించిన పౌరసత్వ చట్టం అమలుకు ఈ నెల 11న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. డిసెంబర్ 31, 2014 కి ముందు ఎలాంటి గుర్తింపు కార్డులు లేకుండా పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ నుండి మతపరమైన హింస కారణంగా భారతదేశానికి వచ్చిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, క్రైస్తవులకు భారత పౌరసత్వం ఇవ్వాలి. అయితే, ఆ దేశాల నుంచి వచ్చిన ముస్లింలకు మాత్రం పౌరసత్వం నిరాకరించబడుతుందని పేర్కొంది. సవరణకు ముందు భారత దేశ పౌరసత్వ చట్టం మతపరమైన గుర్తింపు ఆధారంగా పౌరసత్వాన్ని ఇవ్వాలని ఎక్కడా చెప్పలేదు. కేంద్రంలో రెండోసారి నరేంద్ర మోడీ నేతత్వంలోని బిజెపి అధికారంలోకి వచ్చాక మతపరమైన గుర్తింపు ఆధారంగా పౌరసత్వం ఇచ్చేలా సవరణను తీసుకొచ్చింది. సిఎఎ నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ, కేరళ ప్రభుత్వం, "మత ప్రాతిపదికన పౌరసత్వం మంజూరు చేయడాన్ని సవాల్ చేసింది.

కేరళ ప్రభుత్వం గతంలో ఒకసారి సిఎఎ చెల్లుబాటును ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో కేసు వేసింది. తాజా పిటిషన్‌లో, "బంగ్లాదేశ్, పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చిన ముస్లిమేతరులకు మాత్రమే సిఎఎ ఫాస్ట్ ట్రాక్ పౌరసత్వాన్ని అందిస్తుంది.' కానీ, భారతదేశంలో శ్రీలంక, భూటాన్, మయన్మార్ వంటి పొరుగు దేశాల నుండి వచ్చిన శరణార్థులు ఉన్నారు. వారి మాటేమిటి? చట్టంలో ఈ విషయంలో స్పష్టత లేదు. కేరళ ప్రభుత్వం తన పిటిషన్‌లో ఇంకా ఇలా పేర్కొంది, "మతపరమైన గుర్తింపు, ప్రాంతీయ గుర్తింపు ఆధారంగా వర్గీకరణ పూర్తిగా వివక్షతతో కూడిన చర్య. దేశం చాలా కాలంగా అనుసరిస్తూ వస్తున్న న్యాయ సూత్రాల ప్రకారం, ఒక చట్టం వివక్షపై ఆధారపడి ఉంటే అది చెల్లదు. సిఎఎను సస్పెండ్ చేయాలని, రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను వచ్చే శుక్రవారం విచారిస్తామని సుప్రీంకోర్టు మొన్న తెలిపింది. కేరళ ప్రభుత్వ పిటిషన్ కూడా ఉంది. వివక్షాపూరిత సిఎఎకు వ్యతిరేకంగా 2019, 2020లో దేశవ్యాప్తంగా పెద్దయెత్తున నిరసనలు చోటుచేసుకున్నాయి. అప్పుడు కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందడంతో ఉద్యమం నిలిపివేయబడింది. ప్రభుత్వం కూడా దీనిపై ముందుకు సాగలేదు. అస్సాంతో సహా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఇప్పటికే సిఎఎకి వ్యతిరేకంగా నిరసనలు మొదలయ్యాయి. . కేరళ, తమిళనాడు సహా పలు రాష్ట్ర ప్రభుత్వాలు సీఏఏను అమలు చేయబోమని చెప్పాయి.

చత్తీస్‌గఢ్ మాజీ సిఎం భూపేష్‌పై బెట్టింగ్ యాప్ కేసు

రాయ్‌పూర్ : మహదేవ్ బెట్టింగ్ యాప్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న చత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్‌పై రాష్ట్ర ఆర్థిక నేరాల విభాగం కేసు నమోదు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నివేదిక ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఇఒడబ్ల్యు అధికారులు తెలిపారు. గతేడాది ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు అప్పటి ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ బఘేల్‌కు రూ.508 కోట్లు ఇచ్చినట్లు ఇడి ఆరోపించింది.

రేర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: 104-106, గాలా అర్గోస్, హరికృపా టవర్ దగ్గర, గుజరాత్ కాలేజ్ రోడ్, అహ్మదాబాద్-380006. ఫోన్: 079-40092295

స్వాధీనతా ప్రకటన (అనుబంధం 4 (రూల్ 8(1))

ఏదైతే, క్రింది సంతకందారుడు **రేర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ లిమిటెడ్** (ఇకమీదట "రేర్ ఏఆర్‌సి"గా పేర్కొనబడును) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (SARFAESI చట్టం, 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా బకాయి మొత్తాలను తిరిగిచెల్లించమని రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులను కోరుతూ SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **డిమాండ్ నోటీసు** జారీచేయడమైనది.
రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనంలోకి తీసుకోవడమైనది**.
సెక్యూర్డు అసెట్స్ విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) యొక్క నియమాల క్రింద రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.
ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలను జరపదలచిన వారు **రేర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ లిమిటెడ్** వారికి పూర్తిగా బకాయిలను చెల్లించు వరకు వడ్డీ, తదుపరి వడ్డీ, పెనాల్ వడ్డీ మరియు ఇతర చార్జీలు మరియు దానిపై ఇతర చార్జీలతోసహా దిగువ పేర్కొన్న బకాయిలను చెల్లించుటకు లోబడి ఉంటుంది. ప్రచురణ చేయబడుతున్నది.

1 **1. రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/హామీదారుల పేరు: శ్రీమతి రామసుబ్బమ్మ కొండ (రుణగ్రహీత), శ్రీ చంద్రమౌళి కొండ (సహ రుణగ్రహీత), శ్రీ శివ కుమార్ యల్లంరాజు (హామీదారు1) & శ్రీ సుబ్రహ్మణ్యం అరిపిరాల (హామీదారు 2) డిమాండ్ నోటీసు తేదీ: 13-10-2023; 31-08-2023 నాటికి బాకీపడిన బకాయిలు: రూ.10,02,033/-**
ఆస్తి వివరణ: గుంటూరు ఆర్‌డి పరిధిలో మరియు గుంటూరు మునిసిపల్ లిమిట్స్ యొక్క ఫార్మింగ్ పార్ట్ మరియు వంశంతరాయపురం ఏరియాలోపుగల సర్వే నెం.183/1ఇ, 183/129 మరియు 183/1సి లోని 50.78చ.గ.ల పూర్తి విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్ స్ట్రక్చర్ నెం.7-6-299/2తో కమర్షియల్ షాప్ మొత్తం భాగం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** కొండా రాంబాబు ఆస్తి, **దక్షిణం:** 100 అ.ల వెడల్పు మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, **తూర్పు:** కొండా రామసుబ్బమ్మ ఆస్తి, **పడమర:** 50అ.ల వెడల్పు మున్సిపల్ కార్పొరేషన్ రోడ్.
స్వాధీనం చేసుకున్న తేదీ: 13-03-2024

2 **రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/హామీదారుల పేరు:** శ్రీ జబినూర్ మహ్మద్ (రుణగ్రహీత), శ్రీమతి రేష్మా బేగం మహమ్మద్ (సహ-రుణగ్రహీత), శ్రీ హుస్సేన్ షేక్ (హామీదారు 1) మరియు శ్రీ నూర్ మహబూబ్ మహమ్మద్ (హామీదారు 2) **డిమాండ్ నోటీసు తేదీ: 27-10-2023; 31-08-2023 నాటికి బాకీపడిన బకాయిలు: రూ.10,61,099/-**
ఆస్తి వివరణ: కమర్షియల్ షాప్ డోర్ నం.6/22, వార్డ్ నెం.6, జవ్వారుపేట, మచిలీపట్నం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-521001: **సరిహద్దులు: ఉత్తరం:** శ్రీమతి పువ్వాడ సూర్య కుమారి ఆస్తి, **దక్షిణం:** మున్సిపల్ రోడ్, **తూర్పు:** మావాడిపద్మావతి ఇల్లు, పడమర: మావిడి రామారావు అన్నపూర్ణమ్మ ఇల్లు.
స్వాధీనం చేసుకున్న తేదీ: 13-03-2024

3 **రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/హామీదారుల పేరు:** శ్రీ.శ్రీకాంత్ బీరం (రుణగ్రహీత), శ్రీమతి కమలా కుమారి బీరం (సహ-రుణగ్రహీత), శ్రీ శాంతికుమార్ కడవకొల్లు (హామీదారు) మరియు శ్రీ. అమీన్ మహ్మద్ (హామీదారు 2)**డిమాండ్ నోటీసు తేదీ: 18-10-2023; 31-08-2023 నాటికి బాకీపడిన బకాయిలు: రూ.16,08,095/-**
ఆస్తుల వివరణ: ఐటమ్ నెం.1: కృష్ణ యొక్క మచిలీపట్నం ఎస్.ఆర్.డి.యొక్క ఆర్.డి మరియు కృష్ణా మునిసిపల్ లిమిట్స్ ఫార్మింగ్ పార్ట్, చిలకలపూడి ఏరియాలోపుగల వార్డు నెం.20, సర్వే నెం.443/9 లోని 279చ.గ.ల పూర్తి విస్తీర్ణపు ప్లాట్ నెం.14 గల నివాసిత ఓపెన్ ప్లాట్ మొత్తం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** 33 అ.ల వెడల్పు రోడ్డు-50 అ.లు, **దక్షిణం:** ప్లాట్ నెం.15 సైటు-50 అ.లు, **తూర్పు:** ప్లాట్ నెం.24 యొక్క సైటు-47 అ.లు, **పడమర:** 33 అ.ల వెడల్పు రోడ్డు 53-6 అ.లు.
ఐటమ్ నెం.2: కృష్ణ యొక్క మచిలీపట్నం ఎస్.ఆర్.డి.యొక్క ఆర్.డి మరియు కృష్ణా మునిసిపల్ లిమిట్స్ ఫార్మింగ్ పార్ట్, చిలకలపూడి ఏరియాలోపుగల వార్డు నెం.20, సర్వే నెం.443/3 లోని 200చ.గ.ల పూర్తి విస్తీర్ణపు ప్లాట్ నెం.39 గల నివాసిత ఓపెన్ ప్లాట్ మొత్తం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.38 యొక్క సైటు-50 అ.లు, **దక్షిణం:** ప్లాట్ నెం.40 సైటు-50 అ.లు, **తూర్పు:** ప్లాట్ నెం.49 యొక్క సైటు-50 అ.లు, **పడమర:** 33 అ.ల వెడల్పు రోడ్డు 36 అ.లు.
ఐటమ్ నెం.3: కృష్ణ యొక్క మచిలీపట్నం ఎస్.ఆర్.డి.యొక్క ఆర్.డి మరియు కృష్ణా మునిసిపల్ లిమిట్స్ ఫార్మింగ్ పార్ట్, చిలకలపూడి ఏరియాలోపుగల వార్డు నెం.20, సర్వే నెం.443/3 లోని 248చ.గ.ల పూర్తి విస్తీర్ణపు ప్లాట్ నెం.59గల నివాసిత ఓపెన్ ప్లాట్ మొత్తం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.55 యొక్క సైటు-72అ.లు, **దక్షిణం:** ప్లాట్ నెం.57 సైటు-52అ.లు, **తూర్పు:** పంట బోదే-36 అ.లు, **పడమర:** 33అ.ల వెడల్పు రోడ్డు 36 అ.లు.
స్వాధీనం చేసుకున్న తేదీ: 13-03-2024

4 **రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/హామీదారుల పేరు:** శ్రీ సుబ్రహ్మణ్యం దోనేపూడి (రుణగ్రహీత), శ్రీమతి లక్ష్మి దోనేపూడి (సహ-రుణగ్రహీత) & శ్రీ ఆంజనేయులు పోలుకొండ (హామీదారు)
డిమాండ్ నోటీసు తేదీ: 19-10-2023; 31-08-2023 నాటికి బాకీపడిన బకాయిలు: రూ.16,22,883/- ఆస్తి వివరణ: సర్వే నెం.360/1, డోర్ నెం.5-58/1 దగ్గర, కృష్ణా మున్సిపల్ లిమిట్స్ యొక్క ఫార్మింగ్ పార్ట్, మందపల్లి ఏరియా, ఆంధ్రప్రదేశ్ లోని 290.4చ.గ.ల పూర్తి విస్తీర్ణంలో నివాసిత ఓపెన్ ప్లాట్ మొత్తం భాగం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** డి.బసవేశ్వరరావు స్థలం, **పడమర:** డి.బసవయ్య స్థలం.
స్వాధీనం చేసుకున్న తేదీ: 12-03-2024

తేదీ: 13-03-2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం: గుంటూరు, మచిలీపట్నం, మందపల్లి, గుడివాడ **రేర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ లిమిటెడ్**

homefirst We'll take you home
Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 180030008425
Email ID: loanfirst@homefirstindia.com

స్వాధీనతా నోటీసు
రెఫ్ : సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 యొక్క సబ్ రూల్ (1) కింద స్వాధీనతా నోటీసు.

ఏదైతే, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు, క్రింద ఇవ్వబడిన దాని సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసుకు అనుగుణంగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క యాక్ట్ నం.54) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) కింద అతని అందించబడిన అధికారాలను ఉపయోగిస్తూ సంబంధిత నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోపట మిగిలిన బకాయిలు చెల్లించమని పేరు క్రింద మిమ్మల్ని/రుణగ్రహీతలను కోరడమైనది. మీరు/రుణగ్రహీతలు, ఏది ఏమైనా నిర్ణీత సమయంలోపట మిగిలిన బకాయిలు చెల్లించుటలో విఫలం చెందినారు, కావునా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారు అధ్యాయనం చేసి మరియు అక్కడ క్రింద రూల్స్‌తో చదువుతూ SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) నిబంధనల క్రింద నిర్ణయించే హక్కులు కలిగి ఉండి, ఇక్కడ దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అస్సెట్స్ స్వాధీనం చేసుకోవడమైనది:

క్ర. సం.	రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారుల పేరు	తనఖా ఆస్తి వివరణ	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి మొత్తం బకాయిలు (రూ.లో)	స్వాధీనతా తేది
1	చేగు లలిత శ్రావణి, చేగు రమేష్‌బాబు	ఆర్.ఎస్.నం.96, డో.నం.75-10-15 వద్ద, భవానీపురం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ ఎస్ఆర్ఓ, కృష్ణాజిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012	15-12-2021	17,63,923	24-06-2023
2	మంగళగిరి లింగాచారి, మంగళగిరి రామ్ ప్రకాష్, మంగళగిరి హేమవతి	ఇంటి నం.డో.నం.404-1ఎ, ప్లాట్ నం.24, నందిగామ శివారు రామకృష్ణాపురం, సత్తెనపల్లి మండలం, ఎస్ఆర్ఓ సత్తెనపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522403.	03-01-2024	8,09,763	13-03- 2024
3	నల్లూరి సుజాత, నల్లూరి రవి తేజ	ఆర్.ఎస్.నం.5/3లో ఫ్లాట్ నం.402, 3వ అంతస్తు, తో 1100 చ.అ.లు. ప్లింత్ 100 చ.అ.లు. కామన్, 40 చ.అ.లు. స్కూటర్ పార్కింగ్, ఫ్లాట్ 9, (డో.నం.18-41 వద్ద) కానూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, పెనమలూరు మండలం, ఎస్ఆర్ఓ పటమట, కృష్ణాజిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007.	03-01-2024	19,24,175	13-03- 2024

రుణగ్రహీత మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత/హామీదారుడు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద అతను అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా పైన సూచించిన ఆస్తులు/సెక్యూర్డ్ అస్సెట్స్ ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు పూర్తి మొత్తం చెల్లింపు వరకు తదుపరి వడ్డీతో ఆస్తులు/సెక్యూర్డ్ అస్సెట్స్ ఎదురుగా పైన పేర్కొన్న మొత్తం హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను. సెక్యూర్డ్ అస్సెట్స్ విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలు అహ్వానించడమైనదని రుణగ్రహీతలు శ్రద్ధ వహించవలెను.

తేది: 18.03.2024 **అధీకృత అధికారి ద్వారా సంతకం**
ప్రదేశం: గుంటూరు మరియు విజయవాడ **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**

సహాయక శిబిరంపై ఇజ్రాయిల్ పాశవిక దాడి

- 12 మంది మృతి
- పలువురికి తీవ్రగాయాలు
- 31,645కి పెరిగిన మరణాలు

జెరూసలేం : గాజాపై ఇజ్రాయిల్ పాశవిక దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. శనివారం సెంట్రల్ గాజాలో డెయిర్ అల్ బలాహ్‌లోని నుసిరత్ సహాయక శిబిరంపై ఇజ్రాయిల్ సైన్యం దాడి చేయడంతో 12 మంది మరణించారు. చిన్నారులు, మహిళలతోసహా అనేక మంది గాయపడ్డారు. రెఫ్యూజీ క్యాంప్‌లోని మాతిర్ కుటుంబానికి చెందిన ఒక అపార్ట్‌మెంట్‌పై ఈ దాడి జరిగింది. దీంతో, ఆ ప్రదేశమంతా యుద్ధభూమిని తలపించింది. గాజాపై ఇజ్రాయిల్ దాడులతో ఇప్పటి వరకూ 31,645 మరణించినట్లు అధికారులు చెప్పారు. 73,676 మంది గాయపడ్డారు. మరోవైపు ఇజ్రాయిల్ అదుపులో దాదాపు 10 వేల మంది పాలస్తీనీయన్లు ఉన్నట్లు స్వచ్ఛంద సంస్థలు అంచనా వేస్తున్నాయి.

చర్చలు పున:ప్రారంభం

గాజాలో ఇజ్రాయిల్ కాల్పుల విరమణపై చర్చలు ఆదివారం నాడు ఖతార్‌లో పున:ప్రారంభమయ్యాయి. కాల్పులను ముగించడానికి హమాస్ ప్రతిపాదించిన మూడు దశల ప్రణాళికపై ఈ చర్చల్లో వాదనలు జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

అమెరికా ఆయుధాలతోనే గాజాలో నరమేధం : ఆమ్నెస్టీ

గాజాలో 30 వేలకు పైగా ప్రజల్ని హత్య చేయడానికి అమెరికా తయారు చేసిన ఆయుధాలనే ఇజ్రాయిల్ ఉపయోగించిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ విమర్శించింది. ఈ మేరకు ఆమ్నెస్టీ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. గాజాలో కాల్పుల విరమణను అమలు చేయాలని, ఇజ్రాయిల్‌కు అమెరికా ఆయుధాల సరఫరాను ఆపాలని ఆమ్నెస్టీ విజ్ఞప్తి చేసింది.

homefirst We'll take you home
Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-IV-A [రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.
సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా కాలమ్ (ii) ప్రకారం దిగువ వివరించిన స్థిరాస్తులు కాలమ్ (iii) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనాఖా/చార్జ్ చేసినవి, దిగువ ఇచ్చిన వివరాలు గల బకాయిలు ప్లస్ వడ్డీ తెలిసిన మేరకు మరియు బకాయిలు తిరిగిచెల్లించుటలో విఫలమైనందున హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడి, సదరు ఆస్తి/లు విక్రయం ద్వారా తెలిసిన మేరకు బకాయిలు ప్రతిపాదిస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద అధికారాం అధ్యాయనం చేస్తూ దిగువసంతకందారుడు "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి మీద" మరియు "ఏది ఏమైనా ఆ విధంగా" దిగువ వివరించిన విధంగా విక్రయించబడును. హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు బకాయిలు కాలమ్ (i) ప్రకారం రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు) బకాయిలు తిరిగిరాబట్టుకొనుటకు "ఆన్ లైన్"గా వేలం నిర్వహించబడును.

క్ర. సం	రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు)	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనత తేది	రిజర్వుధర	ఇఎమ్‌డి మొత్తం	వేలం తేది మరియు సమయం	ఇఎమ్‌డి మరియు డాక్యుమెంట్ దాఖలకు చివరి తేది మరియు సమయం	అధీకృత అధికారి నంబర్
1.	మంగళగిరి లింగాచారి, మంగళగిరి రామ్ ప్రకాష్, మంగళగిరి హేమవతి	హౌ.నం. డో.నం.404-1ఎ, ప్లాట్ నం.24, నందిగామ శివారు రామకృష్ణాపురం, సత్తెనపల్లి మండలం, ఎస్ఆర్ఓ సత్తెనపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ 522403.	03-01-2024	8,09,763	13-03-2024	7,86,650	78,665	18-04-2024 (11am-2pm)	16-04-2024 (upto 5pm)	9052106190
2.	చేగు లలిత శ్రావణి, చేగు రమేష్‌బాబు	ఆర్ఎస్ నం.96, డో.నం.75-10-15, భవానీపురం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ ఎస్ఆర్ఓ, కృష్ణాజిల్లా, విజయవాడ ఆంధ్రప్రదేశ్-520012.	15-12-2021	17,63,923	14-03-2024	15,23,970	1,52,397	18-04-2024 (11am-2pm)	16-04-2024 (upto 5pm)	9491222189

నియమాలు మరియు షరతులు :

ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్	ఇ-వేలం వెబ్‌సైట్/వివరాలకు, ఇతర నియమాలు మరియు షరతులు	ఎ/సి నం: బయానా/ఇతర మొత్తం డిపాజిట్ కొరకు	శాఖ ఐఎఫ్ఎస్‌సి కోడ్	లబ్ధిదారుని పేరు
కంపెనీ పేరు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్-(ఆక్షన్ టైగర్) హెల్ప్ లైన్ నం: 079-35022160/149/812 సంప్రదించాల్సిన వ్యక్తి: రామ్‌శర్మ- 8000023297, ఇ-మెయిల్ ఐడిలు: ramprasad@auctiontiger.net మరియు support@auctiontiger.net.	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ - యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం - రూ.10,000/-. వెబ్ పోర్టల్ (https://homefirst.auctiontiger.net) వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువసంతకందారుని ద్వారా విక్రయం జరుగుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారమ్, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం విక్రయానికి సంబంధించిన సాధారణ నిబంధనలు మరియు షరతులు కలిగిన ఇ-వేలం టెండర్ డాక్యుమెంట్ పోర్టల్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, ఆస్తులపై ఎటువంటి భారం లేదు. ఏది ఏమైనప్పటికీ, వేలం వేయబడిన ఆస్తి/హక్కులు మరియు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/ప్రభావానికి సంబంధించిన భారాలు, వారి బిడ్‌ను సమర్పించే ముందు తమ స్వంత స్వతంత్ర విచారణలను ఉద్దేశించిన బిడ్డర్లు చేయాలి. ఇ-వేలం ప్రకటన ఏర్పరచబడదు మరియు హోమ్ ఫస్ట్ యొక్క ఏదైనా నిబద్ధత లేదా ఏదైనా ప్రాతినిధ్యంగా పరిగణించబడదు. హోమ్ ఫస్ట్‌కు తెలిసినా లేదా తెలియకపోయినా ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో ఉన్న అన్ని భారాలతో ఆస్తి విక్రయించబడుతోంది. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదైనా థర్డ్-పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సూచించిన నియమాలు/షరతులకు లోబడి విక్రయం జరుగును.

SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు

రుణగ్రహీత/హామీదారులు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని ఇ-వేలం తేదీకి ముందు నవీనమైన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు చెల్లించాలని దీని ద్వారా తెలియజేయబడతారు, లేని పక్షంలో ఆస్తి వేలం వేయబడుతుంది/విక్రయం చేయబడుతుంది మరియు బకాయిలు ఏదైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి పొందవచ్చు.

తేది: 18.03.2024 **అధీకృత అధికారి ద్వారా సంతకం,**
ప్రదేశం: గుంటూరు, విజయవాడ **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**

మీ కోసం

ఎండలో ఎక్కువ సేపు తిరగడం వల్ల తలనొప్పి వచ్చినా తల తిరిగినట్లుగా ఉన్నా చిన్న అల్లం ముక్క నూరి నిమ్మరసంలో కలిపి తాగితే వెంటనే ఉపశమనం కలుగుతుంది.

జీవన సౌరభం

విజయం కోసం ప్రయత్నించడమే జీవితం కాకూడదు.
విలువల కోసం జీవించడమే జీవిత లక్ష్యం కావాలి.

బుడి బుడి అడుగులు

బుడి బుడి అడుగుల బుడ్డోడా
పడుతూ లేచే చిన్నోడా
బోసి నవ్వులు నవ్వేవాడా
మాకు సంతోషాన్ని ఇచ్చే వాడా

వచ్చీ రాని మాటలతో అలరించే వాడా
టాటా అంటూ చేతులూపేవాడా
అర్థమైందంటూ తల ఆడించేవాడా
నీ చేష్టలతో మమ్ము మురిపించేవాడా

ఫోజులెన్నో ఇచ్చే వాడా
అమ్మమ్మతో గోరు ముద్దలు తినే వాడా
తాతయ్యతో షికారు వెళ్ళే వాడా
ఎంచక్కా రాగాలు తీసే వాడా
అమ్మ కనపడగానే ఒళ్ళో చేరే వాడా
హాయిగా ఆడుకుని బజ్జుకునే వాడా!

– కనుమ ఎల్లారెడ్డి, ఆస్టిన్, టెక్సస్ స్టేట్, అమెరికా, 93915 23027.



తేడాలు గుర్తించండి

పిల్లలూ, ఇక్కడ ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు బొమ్మల్లో మూడు తేడాలు ఉన్నాయి. గుర్తించండి చూద్దాం.

నేను గీసిన బొమ్మ

జె.అక్షయ, 3వ తరగతి,
ఎం.పి.పి.ఎస్; వానపాముల (హెచ్.డబ్ల్యు),
పెద పారుపూడి మండలం, కృష్ణా జిల్లా

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఎండల్లో పండ్లు, పండ్ల రసాలే మేలు

వేసవిలో ఒంట్లోని శక్తి వేగంగా హరించుకుపోతుంది. ఈ సీజన్‌లో లభించే పండ్లు, పండ్ల రసాలు తీసుకుంటే ఎంతోకొంత ఉపశమనం పొందొచ్చు. పండ్లుగా తినటమే కాకుండా రసాలు (జ్యూసులు)గా కూడా తీసుకుంటే చక్కటి ఆరోగ్యం సొంతమవుతుంది.

బొప్పాయి, జామ, ఆపిల్, ద్రాక్ష, మామిడి, పుచ్చకాయ వంటివి మార్కెట్లో విరివిగా దొరుకుతున్నాయి. పండ్లలో బెటాకెరోటీన్, యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్–సి, పొటాషియం, విటమిన్–బి కలిగివుండటం వల్ల శరీరానికి కావాల్సిన వ్యాధి నిరోధక శక్తి సమకూరుతుంది. మంచి ఆరోగ్యానికి కూడా ఇవి దోహదపడతాయి. పుల్లని నిమ్మ, నారింజ పండ్లలో విటమిన్–సి అధికంగా ఉంటుంది. పండ్లుగానూ, జ్యూస్‌లుగానూ కూడా వీటిని తీసుకోవచ్చు. అయితే, జ్యూస్ కన్నా పండ్లను నేరుగా తీసుకోవటం మంచిది. పండ్లలో ఎక్కువ శాతం విటమిన్లు, మినరల్స్, ఫైబర్లు, ఫ్లావానోయిడ్స్ ఉంటాయి. జ్యూస్ చేసేటప్పుడు తొక్కను తీసేస్తుంటాం. అలాంటప్పుడు వాటిలో ఉండే ఫైబర్, మినరల్స్, విటమిన్స్ తగ్గిపోతాయి. పండ్లను తీసుకోవటం ద్వారా శరీరంలో షుగర్

శాతం పెరగకుండా ఉంటుంది. పీచు శాతం ఎక్కువగా ఉండటంతో జీర్ణక్రియ నెమ్మదిగా జరిగి గ్యాస్ట్రిక్ తగ్గిస్తుంది. పండ్ల రసాల్లో పీచు పదార్థం లేకపోవటంతో త్వరగా జీర్ణం అయ్యి, రక్తంలోని షుగర్ లెవల్స్ పెరుగుతాయి. పండ్ల రసం కన్నా పండ్ల వల్ల వచ్చే కేలరీలు తక్కువగా ఉంటాయి. జ్యూస్‌లో వాడే చక్కెర వల్ల కేలరీలు పెరిగి, అధిక బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్, ఫాయిటో స్టెరోల్స్, ఫ్లావనోయిడ్స్ వంటివి శరీర ఆరోగ్యానికి కూడా దోహదపడతాయి.

ఈ కాలంలో లభించే పండ్లు – ఉపయోగాలు

పుచ్చకాయ : వేసవిలో ప్రత్యేకంగా దొరికే పుచ్చకాయల్లో నీటిశాతం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇవి తీసుకుంటే డీహైడ్రేషన్ సమస్య తగ్గుతుంది.

పచ్చి మామిడి రసం : పచ్చి మామిడిని కూడా ముక్కలుగా కోసి తినొచ్చు. లేదా మిక్సీలో వేసి రసంలా చేసి తాగొచ్చు. ఇది కూడా వేసవి తాపాన్ని తగ్గించేసి శరీరానికి శక్తినిస్తుంది. టిఫిన్ లేదా భోజనం ఒకవేళ ఆలస్యమైనా రోజంతా అలసట రాకుండా ఉంటుంది.

మ్యాంగో లస్సీ : ఇప్పుడిప్పుడే మామిడి పండ్లు మార్కెట్లోకి వస్తున్నాయి. పండ్ల నుంచి రసాన్ని తీసి లస్సీలా కూడా తాగేయొచ్చు. ఇది నార్మల్ లస్సీ కంటే కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. పెరుగు కూడా కలుపుకోవచ్చు. ఈ రెండింటి కలయిక అద్భుతంగా ఉంటుంది.

నిమ్మ నీరు : ఎండాకాలంలో తప్పకుండా నిమ్మరసం తీసుకోవాలి. ఈ రసాన్ని నీటిలో పిండి కొద్దిగా ఉప్పు, కొద్దిగా పంచదార వేసి షర్బత్‌లా తీసుకోవచ్చు. తక్షణ శక్తిని, తాజాదనాన్ని పొందొచ్చు.

కొబ్బరి బోండాం : వేసవిలోనే కాదు, ఎప్పుడూ ఆరోగ్యకరమైన పానీయం కొబ్బరి నీరు. వేసవి తాపాన్ని తట్టుకోవటానికి రోజుకు ఒక గ్లాస్ కొబ్బరినీటిని తీసుకుంటే మంచిది. దీనివల్ల అందులోని ఎలక్ట్రోలైట్స్ మన శరీరానికి అందుతాయి.

చెరకు రసం : చెరకు రసంతో తక్షణ శక్తి లభిస్తుంది. వేడికారణంగా అలసిన శరీరానికి దీనివల్ల ఉపశమనం లభిస్తుంది.

కాకరకాయతో ఎన్నో లాభాలు

రుచిలో చేదైనా..శరీరానికి పోషకాలు అందించటంలో కాకరకాయ మాత్రం అమ్మతనంలా పనిచేస్తుంది. ఇందులో ఖనిజ లవణాలూ, విటమిన్లూ, పీచూ వంటివి పుష్కలంగా ఉండి ఆరోగ్యాన్ని సంరక్షించటంలో ముఖ్యపాత్ర వహిస్తాయి.

కాకరకాయను మన ఆహారంలో భాగం చేసుకోవటం వల్ల అనేక ఆరోగ్యకరమైన లాభాలున్నాయి. ఆస్తమాకు ఆయుర్వేద ఔషధంగా ఇది పనిచేస్తుంది. శరీరానికి ఇమ్యూనిటీని అందిస్తుంది. కాకరను తరచూ తినటం వల్ల చర్మ, రక్త సమస్యలు దూరమవుతాయి. ఆస్తమా, బ్రాంకైటిస్, దగ్గు, శ్వాస సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఏ కాలంలోనైనా వీటిని తీసుకోవచ్చు. రోగ నిరోధక వ్యవస్థను పెంపొందించటానికి, బరువు తగ్గటానికి దోహదపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు రోగాలను దూరం చేస్తాయి. రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారి ఇన్ఫెక్షన్లు దూరం అవుతాయి. ఈ కాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరం నుంచి ట్యాక్సిన్లు బయటకు పోయేలా చూస్తాయి. వీటిలో కేలరీలు, కొవ్వు,

కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. వీటిలో ఎక్కువ మోతాదులో ఉండే పొటాషియం శరీరంలోని అధిక సోడియాన్ని గ్రహించి రక్తపోటును అదుపులో ఉంచుతుంది. వీటిల్లోని ఐరన్, ఫోలిక్ యాసిడ్ హృద్రోగాల నుంచి దూరం చేస్తాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. మూత్రాశయ పరితీరును మెరుగుపరుస్తాయి. తిన్నవెంటనే కడుపు నిండిన భావన కలుగుతుంది. త్వరగా ఆకలివేయదు. బరువు తగ్గాలనుకునేవారు దీన్ని తమ ఆహార ప్రణాళికలో చేర్చుకోవచ్చు. రొమ్ము, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ల ముప్పును తగ్గిస్తుంది. ఈ కూరగాయలో ఉండే బీమా కెరోటిన్, విటమిన్ ఎ కంటి చూపును మెరుగుపరుస్తాయి.అందువల్ల ప్రతిఒక్కరూ కాయరకాయలను తినటం ఎంతో మంచిది.

ప్రధాని సభలో తొక్కిసలాట

- పలువురికి గాయాలు
- మోడీ ప్రసంగం ప్రారంభించగానే వెనుదిరిగిన ప్రజలు

తొక్కిసలాట నేపథ్యంలో రైలింగ్‌ను దాటుతున్న కార్యకర్తలు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రధాని మోడీ పాల్గొన్న చిలకలూరుపేట సభలో తొక్కిసలాట జరగడంతో కొందరికి గాయాలయ్యాయి. ప్రధాని రావడానికి గంట ముందు కొన్ని గ్యాలరీలు ఖాళీగా ఉండడంతో వేదికపై నుంచి మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ప్రజలను ఆంక్షలు పెట్టి బయట ఉంచొద్దని, అందరినీ లోపలికి పంపాలని పోలీసు అధికారులకు సూచించారు. అప్పటి వరకు వివిఐపి, మీడియా గ్యాలరీలలోకి పాస్‌లు ఉన్న వారినే అనుమతించారు. పుల్లారావు సూచనతో ఒక్కసారి సాధారణ ప్రజలను కూడా ఈ గ్యాలరీల్లోకి వదిలారు. బారికేడ్లను తొలగించడంతో ఒక్కసారిగా వీటిలోకి ప్రవేశించడానికి ప్రయత్నించడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. అప్పటికే ఉన్న మహిళలు, ప్రజాప్రతినిధులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. అచ్చెన్నాయుడు ప్రసంగం ప్రారంభించగానే సభా వేదికపైకి ప్రధాని మోడీ వచ్చారు. దీంతో, అచ్చెన్నాయుడు ప్రసంగం అర్ధాంతరంగా ఆపేశారు. తరువాత పవన కల్యాణ్ ప్రసంగం ప్రారంభించారు. తొక్కిసలాటలో పలువురికి గాయాలయ్యాయి. మధ్యాహ్నం మూడు గంటల వరకు గ్యాలరీలన్నీ ఖాళీగా ఉన్నాయి. ఎండ తీవ్రత తగ్గిన తరువాత నాలుగు గంటలకు ఒక్కసారి ప్రజలు గ్యాలరీల్లోకి రావడంతో రద్దీ పెరిగింది. పోలీసు ఉన్నతాధికారులు, దిగువ స్థాయి అధికారులు, పార్టీల వలంటీర్ల నిర్వహణ లోపం స్పష్టంగా కనిపించింది. నారా లోకేష్ కూర్చున్న గ్యాలరీలోకి కూడా యువకులు చొచ్చుకురావడంతో ఆయన అక్కడ నుంచి నిష్క్రమించారు.

మోడీ ప్రసంగం ప్రారంభం కాగానే వెనుదిరిగిన జనం

ప్రధాని ప్రసంగం ప్రారంభం కాగానే ప్రజలంతా ఒక్కసారిగా లేచి బయటకు రావడం కన్పించింది. సభ ముగియకుండానే వెళ్లిపోతున్నారే మిటని వారిని ప్రశ్నించగా, చంద్రబాబు మాట్లాడడం అయిపోయిందిగా ఇంకెందుకు అని వారు సమాధానం ఇచ్చారు.

ప్రధాని ప్రసంగానికి అంతరాయం

ప్రధాని ప్రసంగిస్తున్న సమయంలో మైకులు మూడుసార్లు పనిచేయలేదు. దీంతో, ఆయన తన ప్రసంగాన్ని మూడుసార్లూ ఆపేశారు. అనువాదం చేయడానికి దగ్గుబాటి పురందీశ్వరి ఇబ్బంది పడ్డారు.

రాజధాని ప్రస్తావన లేకుండానే ముగింపు

రాజధాని జిల్లాలో సభ ఏర్పాటు చేసిన టిడిపి, జనసేన, బిజెపి ఈ అంశానికి ఏ మాత్రమూ ప్రాధాన్యత ఇవ్వలేదు. రాజధాని అంశాన్ని ప్రధాని ప్రస్తావించలేదు. దీంతో, రాజధానివాసులతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలూ తీవ్ర నిరాశకు గురయ్యారు.

నేను గెలవకపోతే అమెరికాలో 'రక్తపాతమే': ట్రంప్

చైనా కార్లను అనుమతించబోం..

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో బైడెన్‌తో మరోసారి పోటీకి సిద్ధమైన డొనాల్డ్ ట్రంప్ శనివారం మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. నవంబర్ 5న జరగబోయే ఎన్నికలు అమెరికా చరిత్రలో నిలిచిపోనున్నాయని అన్నారు. తాను మళ్లీ అధికారంలోకి రాకపోతే దేశంలో 'రక్తపాతం' మొదలవుతుందని పేర్కొన్నారు. బైడెన్ విధానాలను విమర్శిస్తూ ఒహైయోలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే మెక్సికోలో కార్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్న చైనా నిర్ణయాన్ని కూడా ట్రంప్ తీవ్రంగా విమర్శించారు. తాను అధికారంలోకి వస్తే అక్కడ ఉత్పత్తయ్యే కార్లను అమెరికాలో విక్రయించడానికి అనుమతించబోనని తెలిపారు. 100 శాతం దిగుమతి సుంకాలు విధిస్తామని చెప్పారు. పరోక్షంగా బైడెన్ వాహన పరిశ్రమ విధానాలను లక్ష్యంగా చేసుకొని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈసారి తాను గెలవకపోతే.. బహుశా అమెరికాలో మరోసారి ఎన్నికలు ఉండబోవని అన్నారు.

ట్రంప్ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు రావటంతో ఆయన ఎన్నికల ప్రచార బృందం అధికార ప్రతినిధి కారోలిన్ లీవిట్ వివరణ ఇచ్చారు. బైడెన్ విధానాల వల్ల అమెరికా వాహన పరిశ్రమలో 'ఆర్థిక రక్తపాతం' మొదలవుతుందనే కోణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు వివరించారు. మరోవైపు ప్రస్తుతం జైల్లో ఉన్న తన మద్దతుదారులకు ట్రంప్ సానుభూతి ప్రకటించారు. గత అధ్యక్ష ఎన్నికల సమయంలో క్యాపిటల్ హిల్‌పై దాడి ఘటనలో అరెస్టయిన వారిని ఆయన 'బందీలు'గా, 'దేశభక్తులు'గా అభివర్ణించడం గమనార్హం. అయితే ట్రంప్ వ్యాఖ్యలను బైడెన్ ప్రచార బృందం తప్పుబట్టింది. గత ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన ఆయన మరోసారి రాజకీయ హింసకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించింది. ఆయన ప్రతీకారాన్ని, అతివాదాన్ని ఓటర్లు మరోసారి ఓడిస్తారని వ్యాఖ్యానించింది. అధ్యక్ష అభ్యర్థిత్వానికి కావాల్సిన ప్రతినిధుల మద్దతును డెమోక్రాటిక్ పార్టీ తరపున జో బైడెన్, రిపబ్లికన్ పార్టీ నుంచి ట్రంప్ సాధించిన విషయం తెలిసిందే. నవంబర్‌లో జరగబోయే ఎన్నికల్లో వీరు తలపడనున్నారు.

ట్రంప్‌నకు నా మద్దతు లేదు: మైక్ పెన్స్

ట్రంప్ అభ్యర్థిత్వానికి తాను మద్దతివ్వడం లేదని ఆయన సొంత పార్టీ కీలక నేత మైక్ పెన్స్ తెలిపారు. అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ట్రంప్ అనేక విషయాల్లో పార్టీ విధానాలకు కట్టుబడలేదని వ్యాఖ్యానించారు. తనకు, ట్రంప్‌నకు మధ్య చాలా వ్యత్యాసముందన్నారు. తాను ఉపాధ్యక్షుడిగా ఉన్న సమయంలో రాజ్యాంగానికి లోబడే పనిచేశానన్నారు. ఎక్కడా ఒత్తిళ్లకు తలొగ్గి దారి తప్పలేదని.. అందుకు తాను గర్విస్తున్నానని తెలిపారు. ట్రంప్ హయాంలో పెన్స్ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన విషయం తెలిసిందే. గత ఎన్నికల సమయంలో ఫలితాల అనంతరం ట్రంప్ అనుసరించిన వైఖరి, ఆయన మద్దతుదారులు క్యాపిటల్ హిల్‌పై దాడికి దిగడాన్ని పెన్స్ తీవ్రంగా తప్పుబట్టిన విషయం తెలిసిందే.

డబ్ల్యూపిఎల్ విజేత ఆర్‌సిబి

ఫైనల్లో చతికిలబడ్డ ఢిల్లీ

న్యూఢిల్లీ : మహిళా ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్) రెండో సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) విజేతగా నిలిచింది. ఆదివారం ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఆర్‌సిబి ఎనిమిది వికెట్లతో ఇంకా మూడు బంతులు మాత్రమే మిగిలిఉండగా విజయం సాధించింది. ఢిల్లీ విధించిన 114 పరుగుల లక్ష్యాన్ని ఆర్‌సిబి 19.3 ఓవర్లల్లో రెండు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. అయితే స్వల్ప లక్ష్యాన్ని కూడా చివరి వరకూ కాపాడుకుని ఢిల్లీ తన పోరాటాన్ని ప్రదర్శించింది. అయితే మొత్తంగా ఈ టోర్నీలో వరసగా రెండోసారి ఫైనల్‌కు చేరిన ఢిల్లీకి ఈ ఏడాది కూడా నిరాశ తప్పలేదు. గత ఏడాది జరిగిన డబ్ల్యూపిఎల్ తొలి సీజన్‌లో తుదిపోరులో ఢిల్లీపై ముంబయి ఇండియన్స్ విజయం సాధించింది టైటిల్‌ను గెలుచుకున్న సంగతి తెలిసిందే.

కాగా, ఆదివారం లక్ష్యఛేదనలో ఆర్‌సిబికి ఓపెనర్లు సోఫియా డివేన్ 32 పరుగులు (27 బంతుల్లో ఒక సిక్స్, ఐదు ఫోర్లు), కెప్టెన్ స్మృతి మంధనా 31 పరుగులు (39 బంతుల్లో మూడు ఫోర్లు)తో శుభారంభం ఇచ్చారు. ఈ తరువాత ఎలీస్ పెర్రీ- వికెట్ కీపర్ రిచా గోష్ అజేయంగా నిలిచి ఆర్‌సిబికి విజయాన్ని అందించారు. ఎలీస్ పెర్రీ 35 పరుగులు (37 బంతుల్లో నాలుగు ఫోర్లు) రిచా ఘోష్ 17 పరుగులు (14 బంతుల్లో రెండు ఫోర్లు) సాధించారు. ఎలీస్ పెర్రీ ఈ లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లలో అగ్రస్థానంలో నిలిచింది. పెర్రీ మొత్తంగా 347 పరుగులు చేయడమే కాకుండా 7 వికెట్లూ పడగొట్టింది. దీంతో ఆరెంజ్‌ను క్యాప్‌ను సొంతం చేసుకుంది. అలాగే పర్పుల్ క్యాప్‌ను కూడా ఆర్‌సిబికి చెందిన శ్రేయాంకా పాటిల్ గెలుచుకుంది.

ఈ టోర్నీలో ముందుగా తడబాటును ఎదుర్కొన్నా ఆ తరువాత ఆర్‌సిబి బలంగా పుంజుకుని ఆఖరికి టైటిల్ విజేతగా నిలిచింది. లీగ్ దశలో 8 మ్యాచ్‌ల్లో నాలుగు చొప్పున విజయాలు, ఓటములతో మూడో స్థానంలో ఆర్‌సిబి నిలిచింది. ఎలిమినేటర్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయికి షాకిచ్చిన ఆర్‌సిబి ఫైనల్‌కు చేరుకుంది.

కాగా, ఆదివారం మ్యాచ్‌లో ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్లు చుక్కలు చూపించారు. ఆరంభంలో దూకుడుగా ఆడిన ఢిల్లీ జట్టును.. కట్టుదిట్టంగా బంతులు వేసి ఉక్కిరిబిక్కిరి చేశారు. ఫలితంగా ఢిల్లీ క్యాపిటల్స్ 18.3 ఓవర్లలో జట్టు 113 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్లు మెగ్ లానింగ్ (23), షెఫాలి వర్మ (44) మినహా ఎవరూ రాణించలేదు. వికెట్ నష్టపోకుండా పవర్ ప్లేలో 61 పరుగులు చేసిన ఢిల్లీకి సోఫీ మోలినక్స్ షాకిచ్చింది. 8వ ఓవర్‌లో వరుసగా 3 వికెట్లు పడగొట్టింది. ఆ తర్వాత కూడా ఢిల్లీ వికెట్ల పతనం ఆగలేదు. వచ్చినవాళ్లు వచ్చినట్టే పెవిలియన్ బాట పట్టారు. చివర్లో రాధా యాదవ్ (12), అరుంధతి రెడ్డి (10) బ్యాటు ఝుళిపించే ప్రయత్నం చేశారు. బెంగళూరు బౌలర్లలో శ్రేయాంకా పాటిల్ 4, సోఫీ మోలినక్స్ 3, ఆశా శోభన 2 వికెట్లు పడగొట్టారు.

నేటి నుంచి ఐపిఎల్ టికెట్ల విక్రయం

చెన్నై : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) పోటీలు ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి మ్యాచ్ ఎంఎ చిదంబరం స్టేడియంలో రాత్రి 7:30 గంటలకు చెన్నై సూపర్ కింగ్స్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ టిక్కెట్ల విక్రయం సోమవారం ఉదయం 9:30 గంటలకు ఆన్‌లైన్‌లో ప్రారంభం కానుంది. స్టేడియంలోని సి, డి, ఇ లోయర్ టికెట్టు ధర రూ.1,700, ఐ, జె, కె అప్పర్ రూ.4,000, ఐ, జె, కె లోయర్ రూ.4,500, సి, డి, ఇ అప్పర్ రూ.4,000, కెఎంకె టెర్రస్ టికెట్టు ధర రూ.7.500గా నిర్ణయించారు. ఆన్‌లైన్‌లో ఒకరు రెండు టిక్కెట్లు మాత్రమే కొనుగోలు చేయవచ్చని, పెటిఎం, చెన్నై సూపర్ కింగ్స్ వెబ్‌సైట్ ద్వారా టికెట్లు కొనుగోలు చేయవచ్చని సిఎస్‌కె చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కెఎస్ విశ్వనాథన్ తెలిపారు. 22న మ్యాచ్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి.

స్వదేశం తిరిగొచ్చిన కోహ్లి



ముంబయి : మరో కొన్ని రోజుల వ్యవధిలోనే ఐపిఎల్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులకు శుభవార్త. ఆర్‌సిబి కీలక ఆటగాడు విరాట్ కోహ్లి భారత్‌కు తిరిగొచ్చాడు. ముంబై విమానాశ్రయంలో విరాట్ కనిపించాడు. గత రెండు నెలలుగా కోహ్లి కుటుంబంతో కలిసి లండన్‌లో ఉన్నారు. ఐపిఎల్ 17వ ఎడిషన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. ఇంకా వారం రోజులు కూడా లేదు. మొదటి మ్యాచ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరగనుంది. ఈ క్రమంలో తొలి మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు ఆటగాళ్ళు ధోనీ, విరాట్ కోహ్లి ముఖాముఖి తలపడనున్నారు. ఈ ఏడాది ఐపిఎల్ ప్రారంభానికి ముందే కింగ్ కోహ్లి దేశానికి తిరిగి రావడంతో ఆర్‌సిబి అభిమానుల్లో ఆనందం నెలకొంది.

అలాగే ఈ ఐపిఎల్ సీజన్ విరాట్ కోహ్లికి చాలా ప్రత్యేకమని చెప్పవచ్చు. ఈ సీజన్‌లో విరాట్ నుంచి మంచి ప్రదర్శన ఉంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ ఏడాదిలో జరిగే టీ20 ప్రపంచ కప్ కోసం విరాట్ ఎంపిక కూడా ఈ ఐపిఎల్‌లో ప్రదర్శనపై ఆధారపడి ఉంటుందని తెలుస్తోంది. 35 ఏళ్ల విరాట్ కోహ్లి భారత్ తరపున 117 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో ఒక సెంచరీ, 37 హాఫ్ సెంచరీలతో 4037 పరుగులు చేశాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68